

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



శనివారం 16-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 44 రూ॥ 6.00




# మంత్రి శీనన్న మాట.. అదే కాంగ్రెస్

# భరోసా బాట



## హామీలన్నీ అమలు చేస్తాం.. అప్పుడే ఓట్లు అడుగుతాం!

## పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతం!






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888






# పాలేరు ప్రజల రుణం తీర్చుకుంటా





- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా..
- పాలేరు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి తీరుత.
- ఈ ఐదేండ్లలో అద్భుత ప్రగతి చేసి చూపిస్తా.
- పాలేరును రోల్ మోడల్ గా అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలబెడత.
- పాలేరు ప్రగతి లో కొత్త చరిత్ర సృష్టించి చూపిస్తా.
- అన్ని రంగాలలో పాలేరును పరుగులు పెట్టిస్తా.
- ఒక్క సారి మాటిస్తే తప్పేది లేదు.. వెనుకడుగు వేసేది రాదు.
- పాలేరు తో పాటు తెలంగాణా మొత్తం అభివృద్ధి లో దూసుకు పోయేలా చేస్తా.
- పేదల కలల రూపం... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం!

- ఇందిరమ్మ ఇండ్లతో మోడల్ గ్రామాలుగా తెలంగాణా పల్లెలు.
- జూన్ 2న రెండో విడత!
- రెండో ఏడాది ఇందిరమ్మ ఇండ్ల జాతర!
- శర వేగంగా జరుగుతున్న మొదటి విడత నిర్మాణాలు.
- ఇప్పటికే అనేక చోట్ల పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్లు.
- మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇంచార్జి లతో జరుపుకుంటున్న గృహ ప్రవేశాలు.
- గత పాలకులు మాటలు చెప్పి మోసం చేశారు.
- పేదల కలలు నిర్వీర్యం చేశారు.
- ఇచ్చిన మాట తప్పి ప్రజలను మోసం చేశారు.
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో గెలిచి, ఒక్క ఇల్లు కూడా కట్టలేదు.
- తెలంగాణ పల్లెల్లో ఇప్పటికీ, ఎప్పటికీ కనిపించేవి ఇందిరమ్మ ఇండ్లు మాత్రమే.
- పేదల పెన్నిధి కాంగ్రెస్ పార్టీ మాత్రమే.







హైదరాబాద్, నేటిధాత్రి:

ఇచ్చిన మాట, చేసిన వాగ్ధానం ఎప్పుడూ మర్చిపోని నాయకుడు రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. ఇది ఎవరో అంటున్న మాట కాదు. సాక్ష్యాత్తు ఆయనను ఎన్నుకున్న పాలేరు నియోజకవర్గ ప్రజలు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించుకొని తాము పుణ్యం చేసుకున్నామని చెప్పుకుంటున్నారు. అంతగా ఆయన ప్రజలను ప్రేమిస్తున్నారు. వారి సమస్యలు తీరుస్తున్నారు. పేదలకు అండగా వుంటున్నారు. సమస్యలతో వచ్చిన వారికి పరిష్కారం చూపిస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండాచూసుకుంటున్నారు. తన నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి కష్టాలు రాకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారు. గత పదేళ్ల కాలంలో సమస్యల వలయంలో చిక్కుకున్న పాలేరు నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. సుందర వనం చేస్తున్నారు. నందన వనంలా తీర్చిదిద్దుతున్నారు. పాలేరు రూపురేఖలు మార్చుతున్నారు. ఆదర్శ నియోజకవర్గంగా మార్చేస్తున్నారు. అంతలా అందమైన, ఆరోగ్యవంతమైన నియోజక వర్గంగా పాలేరును బాగు చేస్తున్నారు. ఎటు చూసినా పాలేరు నియోజకవర్గంలో అనేక అభివృద్ది పనులు శర వేగంగా జరుగుతున్నాయి. అందుకే ఆయన గెలిచిన మొదటి రోజు నుంచి ఇప్పటి వరకు ఒకటే మాట చెబుతున్నారు. మళ్లీ ఎన్నికల నాటికి పాలేరు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చిన తర్వాతే ఓట్ల కోసం వస్తాను. అలా చెప్పిన మాటకు కట్టుబడి ఆయన చేస్తున్న అభివృద్దిని చూసి అందరూ అబ్బురపడాల్సిందే. మిగతా నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఆదర్శంగా తీసుకోవాల్సిందే. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా, పార్టీ గెలుపుకు కీలక భూమిక పోషించిన నాయకుడిగా, రాష్ట్ర మంత్రిగా ప్రభుత్వంలో నెంబర్ 2గా వెలుగొందుతున్న పాలకుడిగా ఆయన పాలేరు నియోజకవర్గ ప్రజలుకు

12లో

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి










నిష్పక్షపాత పత్రిక నిజరూపం
22ND ANNIVERSARY
నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక



శనివారం 16-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 44 రూ॥ 6.00






# శభాష్ నాగల్ గిద్ద పోలీస్!




## నాగల్ గిద్ద సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ యాక్షన్ ప్లాన్ "హాట్సాప్!

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

- ఫార్మ్ లాండ్స్, రియల్ ఎస్టేట్ మోసాలపై నాగల్ గిద్ద పోలీసుల వినూత్న అవగాహన కార్యక్రమం.. సర్వత్రా ప్రశంసలు!
- ఫార్మ్ లాండ్స్ కొనే ముందు జాగ్రత్త.. నకిలీ వెంచర్ల నిర్వాహకుల ఆటకట్టిస్తున్న నాగల్ గిద్ద సబ్ ఇన్స్పెక్టర్!
- అవగాహన కార్యక్రమాల్లో పోలీసులు.....అక్రమార్కులకు అండగా రెవిన్యూ అధికారులు !
- రెవెన్యూ అధికారులు చేయాల్సిన పనిని బాధ్యతగా తీసుకున్న పోలీసులు..!

- "మూడేళ్లలో డబుల్ ప్రాఫిట్" అంటూ వచ్చే ఫార్మ్ ల్యాండ్ స్కీమ్స్ నమ్మొద్దంటున్న ఎస్ఐ రామకృష్ణ!
- రెవెన్యూ శాఖ నిమ్మకు నీరెత్తినట్లున్నా.. ఫార్మ్ ల్యాండ్ బాధితుల పక్షాన నిలిచిన నాగల్ గిద్ద పోలీసులు!
- వ్యవసాయ భూములు, వీకెండ్ హోమ్స్ పేరిట సాగుతున్న అక్రమ దందాలు..!
- ఆకర్షణీయమైన ప్రకటనలతో నట్టేట ముంచుతున్న రియల్ కేటుగాళ్లు?
- అప్రమత్తంగా ఉండాలంటున్న నాగల్ గిద్ద ఎస్ఐ!
- యూట్యూబ్‌లో అబద్ధపు ప్రచారాలు.. నట్టేట ముంచుతున్న రియల్ కేటుగాళ్లు!
- ఇంటర్వ్యూలు చూసి మోసపోకండి.. ముందు వచ్చే చిన్న డిస్క్లైమర్ గమనించండి!
- ఛానెల్స్‌కే నమ్మకం లేని 'డిస్క్లైమర్' ప్రకటనలను చూసి ప్రజలు ఎందుకు మోసపోతున్నారు?
- నామాలు పెట్టుకుని వచ్చి.. చివరకు 'పంగనామాలు' పెడుతున్న రియల్ వ్యాపారులు!
- మోహపూరిత ప్రకటనలతో ఫార్మ్ ల్యాండ్ పెట్టుబడులు.. చివరకు నిండా మునిగే పరిస్థితి!
- చేతులు కాలాక ఆకులు పట్టుకోవద్దు.. ఇప్పుడైనా ఫార్మ్ ల్యాండ్ మోసాలపై అవగాహన తెచ్చుకోండి!
- ఫార్మ్ ల్యాండ్ మాయలో పడొద్దు.. మోసపోయి పోలీసులను ఆశ్రయిస్తున్న బాధితులు కోకొల్లలు!
- 'డబుల్ ఇన్‌కమ్' ఆశ చూపి నిలువునా ముంచుతున్న వ్యాపారులు.. పోలీస్ స్టేషన్ల చుట్టూ బాధితుల క్యూ!
- అధికారులు చేయాల్సిన పనిని పోలీసులు చేస్తుంటే.. రెవెన్యూ శాఖకు సిగ్గుచేటు కాదా?

నేటిధాత్రి, స్టేట్ బ్యూరో:
వ్యవసాయ భూములు, వీకెండ్ హోమ్స్, మరియు "ఆఫ్రికన్ మహోగని, తైవాన్ పింక్ జామ, హైబ్రిడ్ కొబ్బరి, శ్రీగంధం తోటల" పేరిట మూడేళ్లలోనే ఊహించని లాభాలు వస్తాయంటూ అమాయక ప్రజలను నట్టేట ముంచుతున్న నకిలీ రియల్ ఎస్టేట్ కేటుగాళ్ల ఆటకట్టించేందుకు నాగల్‌గిద్ద ఖాకీలు సింగంలా రంగంలోకి దిగారు. ఆకర్షణీయమైన యూట్యూబ్, సోషల్ మీడియా ప్రకటనల వలలో పడి ప్రజలు తమ జీవితకాల కష్టార్జితాన్ని నష్టపోకుండా చూసేందుకు సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ గారు చేపట్టిన "రియల్ మోసాలపై వినూత్న అవగాహన కార్యక్రమం" ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

సాధారణంగా ఇలాంటి అక్రమ వెంచర్లను, ప్లాంటేషన్ స్కీమ్స్‌ను పర్యవేక్షించాల్సిన రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నా.. ప్రజల సొమ్ముకు రక్షణగా నిలవడమే పరమావధిగా భావించి, బాధ్యతను భుజానికెత్తుకున్న నాగల్‌గిద్ద పోలీసుల యాక్షన్ ప్లాన్‌పై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. నకిలీ రియల్ ఎస్టేట్ వెంచర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తూ, ప్రజల్లో చైతన్యం నింపుతున్న నాగల్‌గిద్ద పోలీసులకు హ్యాండ్సప్!

### ఫార్మ్ లాండ్స్, రియల్ ఎస్టేట్ మోసాలపై నాగల్గిద్ద పోలీసుల వినూత్న అవగాహన!

నాగల్గిద్ద మండల పరిధిలో అడ్డగోలుగా వెలుస్తున్న నకిలీ రియల్ ఎస్టేట్, ఫార్మ్ లాండ్ వెంచర్లపై స్థానిక పోలీసులు యుద్ధం ప్రకటించారు. అమాయక ప్రజలు, పెట్టుబడిదారులు మోసగాళ్ల బారిన పడకుండా ఉండేందుకు నాగల్గిద్ద సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ నేతృత్వంలో వినూత్న అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. చట్టాలపై అవగాహన కల్పిస్తూ నకిలీ వెంచర్ల నిర్వాహకుల ఆటకట్టిస్తున్న పోలీసుల తీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

### "మూడేళ్లలో డబుల్ ప్రాఫిట్" అంటూ మోసాల వల!

"కేవలం మూడేళ్లలో డబుల్ ఇన్కమ్.. శ్రీగంధం, మలబార్ వేప ఆఫ్రికన్ మహోగని, తైవాన్ పింక్ జామ, హైబ్రిడ్ కొబ్బరి తోటలతో కోట్లు కురిపిస్తాం" అంటూ వస్తున్న ప్రకటనలు ముమ్మాటికీ మోసాల వల అని ఎస్ఐ రామకృష్ణ స్పష్టం చేశారు. ఇటువంటి గిమ్మిక్కులను నమ్మి అగ్రిమెంట్ చేసుకుంటే అసలుకే ఎసరు వస్తుందని, మోహపూరిత ప్రకటనలతో ఫార్మ్ ల్యాండ్‌లో పెట్టుబడి పెడితే చివరకు నిండా మునగడం ఖాయమని హెచ్చరించారు.

### నామాలు పెట్టుకుని వచ్చి.. చివరకు 'పంగనామాలు'!

మార్కెట్లోకి వచ్చేటప్పుడు నెత్తిన పెద్ద పెద్ద నామాలు పెట్టుకుని, ఎంతో నిజాయితీపరుల్లా బిల్డప్ ఇస్తూ రియల్ వ్యాపారులు రంగంలోకి దిగుతున్నారు. తీరా కష్టమర్ల నుండి కోట్ల రూపాయలు వసూలు చేశాక, బోర్డు తిప్పేసి చివరకు 'పాంగనామాలు' పెడుతున్నారు. 'ఇన్వెస్ట్‌మెంట్' పేరుతో అమాయకుల ఆస్తులను దోపిడీ చేస్తున్న కేటుగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరుతున్నారు.

### హైటెక్ ఫీచర్లు, లొకేషన్ల పేరిట మోసపూరిత బ్రోచర్లు!

బ్రోచర్లలో రంగురంగుల గ్రాఫిక్స్‌తో అబద్ధపు హామీలను గుప్పిస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. వెంచర్లలో క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, ఇంటర్నల్ రోడ్స్, ఫార్మ్ స్టే, వాకింగ్ ట్రాక్ వంటి సౌకర్యాలు ఉంటాయంటూ నమ్మిస్తున్నారన్నారు. అలాగే బీదర్ ఎయిర్‌పోర్టుకు 22 కి.మీ, నాగల్‌గిద్ద మండల కేంద్రానికి 1.5 కి.మీ, నారాయణ్‌ఖేడ్ టౌన్‌కు 12 కి.మీ, 'నిమ్జ్' కు 11 కి.మీ, లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి, సంగమేశ్వర ప్రాజెక్టుకు 10 కి.మీ దూరంలోనే ల్యాండ్ ఉందంటూ లొకేషన్ హైలైట్స్‌తో బురిడీ కొట్టిస్తున్నారని, క్షేత్రస్థాయిలో వీటికి ఎలాంటి అనుమతులు లేవని ఎస్ఐ స్పష్టం చేశారు.

### ఉచిత కార్ల ప్రయాణం.. మధ్యాహ్న భోజనాల గిమ్మిక్కులు!

పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు రియల్ కేటుగాళ్లు సరికొత్త ఎర వేస్తున్నారని ఎస్ఐ వెల్లడించారు. హైదరాబాద్ లాంటి నగరాల నుండి కస్టమర్లను ఉచితంగా కార్లలో సైట్ విజిట్‌కు తీసుకువచ్చి, మధ్యాహ్నం భారీ భోజనాలు ఏర్పాటు చేసి మాయమాటలు చెబుతున్నారన్నారు. కేవలం 25 శాతం అమౌంట్ కడితే చాలు.. వెంటనే అగ్రిమెంట్ రాసిస్తామంటూ స్పాట్‌లోనే టోకెన్ అడ్వాన్సులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇటువంటి గిమ్మిక్కులను నమ్మి అగ్రిమెంట్లు చేసుకుంటే నిండా మునగడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

### యూట్యూబ్ ఛానెల్స్ ప్రచారాల వెనుక అసలు నిజం ఇదేనా?

ఈ మధ్య కాలంలో రియల్ కేటుగాళ్లకు యూట్యూబ్ ఛానెల్స్ పెద్ద అడ్డాగా మారాయి. ఛానెళ్లలో గంటల తరబడి కూర్చుని అబద్ధపు ప్రచారాలతో కూడిన ఇంటర్వ్యూలు ఇస్తూ, నట్టేట ముంచుతున్నారు. ఈ ఇంటర్వ్యూలు చూసి ప్రజలు నిజమేనని భ్రమపడుతున్నారు. కానీ ఆ ఇంటర్వ్యూల వెనుక ఉన్న అసలు రహస్యాన్ని, వ్యాపార ప్రయోజనాలను గమనించలేకపోతున్నారు.

### డిస్క్లైమర్ పెట్టి బాధ్యత తప్పించుకుంటున్న యూట్యూబ్ ఛానెల్స్?

యూట్యూబ్ ఛానెల్స్‌లో వచ్చే ఇంటర్వ్యూల కంటే ముందు స్క్రీన్‌పై వచ్చే చిన్న 'డిస్క్లైమర్' ను ప్రతి ఒక్కరూ గమనించాలి. "ఈ కార్యక్రమ ప్రసారాలతో మా ఛానెల్‌కు ఎలాంటి సంబంధం లేదు.. ప్రేక్షకులదే వ్యక్తిగత నిర్ణయం" అని వారు ముందే చేతులు దులిపేసుకుంటున్నారు. ఛానెల్స్‌కే నమ్మకం లేని ఇటువంటి ప్రకటనలను చూసి ప్రజలు ఎందుకు మోసపోతున్నారని ఎస్ఐ రామకృష్ణ ప్రశ్నించారు.

### వీకెండ్ హోమ్స్ పేరుతో కొత్త మోసాల బిజినెస్!

పట్టణాలకు దూరంగా ప్రశాంతమైన వాతావరణం, వీకెండ్ హోమ్స్, రిసార్ట్స్ అంటూ సరికొత్త మోసాల బిజినెస్‌కు తెరలేపారు. వ్యవసాయ భూములు, అటవీ ప్రాంతాలకు దగ్గరగా ఉండే భూములను చూపించి ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాట్లుగా విక్రయిస్తున్నారు. చట్టాలకు తూట్లు పొడుస్తూ సాగుతున్న ఈ అక్రమ వెంచర్ల మాయలో పడితే పెట్టుబడిదారుల జీవితాలే చిత్తు అవుతాయని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

### చేతులు కాలాక ఆకులు పట్టుకోవద్దు.. ముందే అవగాహన తెచ్చుకోండి!

అంతా అయిపోయాక, నిలువునా మోసపోయాక పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు కాకుండా.. ఫార్మ్ ల్యాండ్స్ లేదా ప్లాట్లు కొనే ముందే వాటి అనుమతులు, లీగల్ డాక్యుమెంట్స్ పై పూర్తి అవగాహన తెచ్చుకోవాలని బాధితులకు సూచిస్తున్నారు.

### 'డబుల్ ఇన్‌కమ్' ఆశ.. పోలీస్ స్టేషన్ల చుట్టూ బాధితుల క్యూ!

ఈ అక్రమ దందాల కారణంగా నేడు పోలీస్ స్టేషన్లలో ల్యాండ్ మోసాల కేసుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతోంది. పోలీసులకు ఇవి తీవ్ర తలనొప్పిగా మారాయి. డబుల్ ఇన్‌కమ్ ఆశతో లబోదిబోమంటూ పోలీస్ స్టేషన్ల చుట్టూ క్యూ కడుతున్న బాధితులు కోకొల్లలుగా ఉన్నారని, ఇప్పటికైనా ప్రజలు కళ్లు తెరవాలని నాగల్గిద్ద పోలీసులు పిలుపునిచ్చారు.

### అధికారులు చేయాల్సిన పనిని పోలీసులు చేస్తుంటే.. రెవెన్యూ శాఖకు సిగ్గుచేటు కాదా?

ఏది ప్రభుత్వ భూమి? ఏది వ్యవసాయ భూమి? ఏ వెంచర్‌కు అనుమతులు ఉన్నాయి? అనే విషయాలపై ప్రజలను చైతన్యపరచాల్సిన కనీస బాధ్యత రెవెన్యూ అధికారులది. కానీ రెవెన్యూ అధికారులు చేయాల్సిన ఈ పనులను నేడు బాధ్యతగా పోలీసులు భుజాన వేసుకున్నారు. అసలు అధికారులు చేయాల్సిన పనిని పోలీసులు చేస్తుంటే.. రెవెన్యూ శాఖకు సిగ్గుచేటు కాదా అని మేధావులు ప్రశ్నిస్తున్నారు.

### రెవెన్యూ వ్యవస్థ నిద్రావస్థలో.. పోలీసుల అవగాహనకు ప్రజల హాట్సాఫ్!

నాగల్గిద్ద మండలంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా నిద్రావస్థలో జోగుతోంది. అక్రమ వెంచర్లు వెలుస్తున్నా, అనుమతులు లేని ఫార్మ్ లాండ్ వ్యాపారాలు సాగుతున్నా రెవెన్యూ శాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. ఈ తరుణంలో నాగల్గిద్ద ఎస్ఐ రామకృష్ణ గారు స్వయంగా రంగంలోకి దిగి ప్రజలను కాపాడేందుకు 'తస్మాత్ జాగ్రత్త' అంటూ అలర్ట్ చేయడం నిజంగా అభినందనీయం.

### అనుమతులు లేని వెంచర్లపై ఎప్పుడు చర్యలు?

నాగల్గిద్ద మండల వ్యాప్తంగా డీటీసీపీ లేదా హెచ్ఎండీఏ లాంటి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా వందల ఎకరాల్లో అక్రమ వెంచర్లు వేస్తున్నారు. వీటిపై రెవెన్యూ మరియు ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే రియల్ ఎస్టేట్ మోసాలపై ప్రజల్లో ఆందోళన రోజురోజుకూ పెరుగుతోంది.






### అనుమతులు లేని ఫార్మ్ లాండ్స్ కొనొద్దు!

ప్రజలారా.. కష్టపడి దాచుకున్న సొమ్మును ఇటువంటి నకిలీ ఫార్మ్ లాండ్స్‌లో పెట్టి నష్టపోకండి. ఏ భూమి కొన్నా ఆ భూమికి సంబంధించిన సర్వే నంబర్లు, లీగల్ క్లియరెన్స్, ప్రభుత్వ అనుమతి పత్రాలను స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సరిచూసుకున్న తర్వాతే రూపాయి పెట్టండి. మోసపూరిత యూట్యూబ్ ప్రకటనలను నమ్మి మోసపోకండి.. తస్మాత్ జాగ్రత్త అంటూ నాగల్‌గిద్ద సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ హెచ్చరిస్తున్నారు.

### సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ అదనపు సూచనలు:

"రిజిస్ట్రేషన్ కాగితాలు చేతికి వచ్చేవరకు ఎవరికీ ఎలాంటి గుడ్డి నమ్మకాలతో నగదు రూపంలో డబ్బులు చెల్లించవద్దు. ఏదైనా వెంచర్ విషయంలో అనుమానం వస్తే వెంటనే స్థానిక పోలీసులను గానీ, రెవెన్యూ అధికారులను గానీ సంప్రదించి సమాచారం తెలుసుకోండి. తక్కువ ధరకే వస్తుందనే ఆశతో మోసగాళ్ల మాయమాటల్లో పడి జీవితకాల సంపాదనను రోడ్డుపాలు చేసుకోవద్దు. చట్టపరమైన నిబంధనలు పాటించని నకిలీ వెంచర్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటాం."




**నేటిధాత్రి** ®
తెలుగు వార్త పత్రిక
22ND ANNIVERSARY

శనివారం 16-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 44 రూ॥ 6.00




# 2034 వరకు నేనే సీఎం

## కాంగ్రెస్‌ను కేంద్రంలో అధికారంలోకి తేవడమే లక్ష్యం: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, నేటిధాత్రి:
గాంధీ కుటుంబానికి దేశంపై విశ్వాసం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు. ఈరోజు (శుక్రవారం) హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికి తనను గౌరవిస్తారని ప్రస్తావించారు. పార్టీని వదిలిపెట్టిన తర్వాత నాయకుల మధ్య మంచి సంబంధాలు ఉండటం చాలా అరుదని తెలిపారు.

**జనం స్విగ్గీ పాలిటిక్స్ కోరుకుంటున్నారు..**

పార్టీని వదిలిపెట్టే సమయంలో విజయవాడకు వెళ్లి చంద్రబాబుకు చెప్పి వచ్చానని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. కాంగ్రెస్‌ను దేశంలో అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉందని.. కాని ప్రధాని కావాలన్న లక్ష్యం లేదని స్పష్టం చేశారు. వికారాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని పదవి తీసుకోవాలని తానే రాహుల్ గాంధీకి చెప్పి ఒప్పించానని ప్రస్తావించారు. ఇప్పుడు జనం స్విగ్గీ పాలిటిక్స్ కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని కూడా ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీ పేరును ఒప్పిస్తామని తెలిపారు.

**దేశానికి కూడా సేవలందిస్తా..**

ఇండియా కూటమి తరుపున ఒక పాలసీ డాక్యుమెంటును తీసుకువచ్చి ప్రజలను తీర్పు ఇవ్వమని కోరతామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్‌కు ప్రజలు అధికారం ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు. 2034 వరకు తాను తెలంగాణలోనే ఉంటానని.. ఇక్కడి ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని చెప్పుకొచ్చారు. 2034 తర్వాత తాను ముఖ్యమంత్రిగా ఉండనని.. తర్వాత తరానికి అవకాశం ఇస్తానని తెలిపారు. దేశానికి కూడా సేవలందిస్తా అని.. తన అనుభవాన్ని దేశం కోసం పంచుతానని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసిన తర్వాత.. ఆయన ఏ బాధ్యతలు అప్పగించిన తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# దేశం గర్వించేలా పుట్టపర్తి అభివృద్ధి



- రాయలసీమ ఒకప్పుడు డ్రాట్ జోన్
- ఇప్పుడు గ్రోత్ జోన్‌గా మారింది
- జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 600 కిలోల బంగారం ఉత్పత్తి
- అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టుకు శంకుస్థాపన
- దేశ అభివృద్ధిలో ఇక ఎపి కీలక భూమి అన్న చంద్రబాబు

పుట్టపర్తి, నేటిధాత్రి:
దేశం గర్వించే రక్షణ కేంద్రంగా పుట్టపర్తి అభివృద్ధి చెందబోతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో 650 ఎకరాల్లో ఏర్పాటు కానున్న అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టుకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. పుట్టపర్తి అంటే ప్రపంచానికి సత్యసాయిబాబా గుర్తొస్తారని, ఇకపై దేశ రక్షణ శక్తికి కూడా పుట్టపర్తి చిరునామాగా నిలుస్తుందని పేర్కొన్నారు.
రాయలసీమ ఒకప్పుడు కరువు ప్రాంతమని.. ఇప్పుడు అభివృద్ధి కేంద్రంగా మారుతోందన్నారు. ఒకప్పుడు బంగారం అంటే కేజీఎఫ్ గుర్తొచ్చేదని.. ఇకపై జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ పేరు వినిపిస్తుందని తెలిపారు.
ఈ ఏడాది జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 600 కిలోల బంగారం ఉత్పత్తి చేయనున్నామని, వచ్చే ఏడాది 1500 కిలోల వరకు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు.
రూ.15,803 కోట్ల పెట్టుబడితో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు ద్వారా 7,500 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని సీఎం తెలిపారు. ఫైటర్ జెట్ ఇంటిగ్రేషన్, పైలట్ టెస్టింగ్ కేంద్రంగా పుట్టపర్తి అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కేవలం 36 రోజుల్లోనే అన్ని అనుమతులు పూర్తి చేసి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామని వెల్లడించారు.
ఆపరేషన్ సిందూర్ భారతీయులకు గర్వకారణమని.. ఆ ఆపరేషన్‌లో వినియోగించిన డ్రోన్లు ఆంధ్రప్రదేశ్‌లోనే తయారు చేసి పరీక్షించామని చంద్రబాబు తెలిపారు.

# నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్ విడుదల

- జూన్ 21న ఎగ్జామ్ నిర్వహణకు తేదీ ఖరారు
- వివరాలు వెల్లడించిన ఎన్‌టీఏ

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో రద్దయిన నీట్ యూజీ 2026 పరీక్షను మళ్లీ నిర్వహించేందుకు

04లో

# వచ్చే ఏడాది నీట్ ఆన్‌లైన్ పరీక్ష

- లీకేజీని అరికట్టేందుకు చర్యలు
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
నీట్ పేపర్ లీక్ వ్యవహారం సంచలనం సృష్టించింది. దాంతో మే 3న నిర్వహించిన

04లో

# గతేడాది కూడా నీట్ ప్రశ్నాపత్రం లీక్

- లీక్ పేపర్లతో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్లు
- టెన్త్, ఇంటర్‌లో అత్తెసరు మార్కులు వచ్చినా నీట్‌లో హవా
- గతేడాది లీక్ ఆనవాళ్లపై దృష్టి సారించిన సీబీఐ





న్యూఢిల్లీ, నేటిధాత్రి:
నీట్ 2026 పరీక్ష పత్రం లీకేజీపై దృష్టిపెట్టిన అధికారులకు గతేడాది లీక్ ఆనవాళ్ల

04లో

# అర్హులందరికీ ఇళ్లు..

## అర్హులందరికీ ఇళ్లు వచ్చే వరకు 3, 4 విడతలు కొనసాగిస్తాం



హైదరాబాద్, నేటిధాత్రి:
జూన్ 2వ తేదీన ఆదిలాబాద్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. తొలి విడతలో మూడు లక్షలకు పైగా ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పుకొచ్చారు. 2.90 లక్షల ఇళ్ల గ్రౌండింగ్ పూర్తి అయిందని.. ఇప్పటికే 50 వేల గృహప్రవేశాలు పూర్తి చేశామని వివరించారు. వరంగల్, ఖమ్మం జిల్లా హౌసింగ్, రెవెన్యూ అంశాలపై ఈరోజు (శుక్రవారం) సచివాలయంలో మంత్రి పొంగులేటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. మరో 2 లక్షల ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని వెల్లడించారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేశామని ప్రస్తావించారు. ఐటీడీఏ ప్రాంతాలకు అదనపు ఇళ్లు కేటాయిస్తున్నామని తెలిపారు

**అర్హులందరికీ ఇళ్లు..**

అర్హులందరికీ ఇళ్లు వచ్చే వరకు 3, 4 విడతలు కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. పాత ఇందిరమ్మ లబ్ధిదారులకు కూడా కొత్త ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. 600 చదరపు అడుగుల ఇళ్ల బిల్లులు క్లియర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో ఫారెస్ట్, సింగరేణి అడ్డంకులు సృష్టించవద్దని చెప్పారు. డబుల్ బెడ్‌రూమ్ కాలనీల్లో మౌలిక వసతులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉచిత ఇసుక సమీప ప్రాంతాల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఖమ్మం, వరంగల్‌లో భూ వివాదాలపై జాయింట్ సర్వే నిర్వహిస్తామని తెలిపారు. రోవర్స్ సర్వేతో భూ సరిహద్దు వివాదాలు పరిష్కారమవుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులు



- రైల్వేశాఖతో కలసి ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు

హైదరాబాద్, నేటిధాత్రి:
హైదరాబాద్ కేంద్రంగా ప్రతిపాదిత హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర రైల్వే శాఖ భాగస్వామ్యంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు రిపోర్టులు, ప్రాజెక్టు అమలులో అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో కలసి పనిచేయాలని, ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, కనెక్టివిటీ, మౌలిక వసతుల అభివృద్ధి, ఇతర అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నుండి ముంబై, చెన్నై, బెంగళూరు ప్రధాన నగరాలకు అనుసంధానించే హై స్పీడ్ రైల్ ప్రాజెక్టు వలన తెలంగాణ రైజింగ్ 2047 ఎకనామిక్ గ్రోత్ కారిడార్‌గా అభివృద్ధి చెందే అవకాశం ఉందని సి.ఎస్ పేర్కొన్నారు. దేశంలో వేగవంతమైన రవాణా వ్యవస్థకు హై స్పీడ్ రైలు ప్రాజెక్టు నిలుస్తుందని, ప్రజల భవిష్యత్ అవసరాలకు, పారిశ్రామిక, ఐటి, పర్యాటక రంగాలలో అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ ఉపకరిస్తుందని సి.ఎస్ తెలిపారు. హైదరాబాద్, పూనే,ముంబై హై స్పీడ్ రైల్ మార్గానికి సంబంధించి డి.పి.ఆర్ సిద్ధం అయ్యిందని రైల్వే అధికారులు తెలిపారు. సుమారు 671 కి. మీటర్ల మార్గానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని, తెలంగాణ రాష్ట్రంలో 93 కి. మీటర్ల మేరకు భూ సేకరణ అవసరం ఉంటుందని, అదేవిధంగా హైదరాబాద్ – బెంగళూరు కారిడార్, హైదరాబాద్– చెన్నై కారిడార్ లో సుమారు 123 కి.మీటర్ల నిడివిలో భూసేకరణ అవసరమని, కోకాపేట, శంషాబాద్ ప్రాంతాలలో రైల్వే డిపోలకు కొంత భూసేకరణ చేయాలని అధికారులు పేర్కొన్నారు. వీటికి సంబంధించి రోడ్లు, భవనాల శాఖ, హెచ్.యం.డి.ఎ, జీఎంఆర్ ఎయిర్ పోర్టు అధికారులు కేంద్ర రైల్వే ప్రాజెక్టు అధికారులతో సమన్వయం చేసుకొని హై స్పీడ్ రైలు ప్రాజెక్ట్ కు సహకరించాలని సి.ఎస్ అన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, నవీన్ మిట్టల్, ఊఓఆం మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, కేంద్ర రైల్వే శాఖ అధికారులు, జీఎంఆర్ ఎయిర్ పోర్టు అధికారులు పాల్గొన్నారు.




# రక్షణ రంగంలో భారత్ బలోపేతం

పుట్టపర్తి, నేటిధాత్రి:
రాయలసీమ లక్ష్యాలను చేరడమే కాదని.. లక్ష్యాలను ఛేదిస్తోందంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రక్షణ రంగంలో భారత్ బలోపేతానికి ఏపీ ప్రధాన కేంద్రంగా మారుతోందని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం పోస్టు పెట్టారు. డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చేపడుతున్న ప్రోగ్రామ్ ఫెసిలిటీ కేంద్రం రాయలసీమ అభివృద్ధిలో మరో కీలక మైలురాయి అని అభివర్ణించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో కలిసి ఈరోజు ఏఎంసీఏ ప్రాజెక్టు శంకుస్థాపనకు హాజరయ్యానని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో స్వదేశీ రక్షణ సాంకేతికతల్లో భారత్ వేగంగా ముందుకు వెళ్తోందని ఉద్ఘాటించారు. స్టెల్త్ సిస్టమ్స్, అడ్వాన్స్‌డ్ ఏవియానిక్స్, సమగ్ర యుద్ధ విమాన సాంకేతికతలో ఏఎంసీఏ ప్రోగ్రామ్ కీలకమని వ్యాఖ్యానించారు. ఈరోజు రాయలసీమలో కీలక రక్షణ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశామని తెలిపారు. రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో 9 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నామని వెల్లడించారు. వ్యూహాత్మక తయారీ, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఎదుగుతోందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# ఫైటర్‌జెట్ల తయారీ కేంద్రం ఏర్పాటు

## ప్రధాని మోడీకి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు



అమరావతి, నేటిధాత్రి:
శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఏఎంసీఏ ప్రాజెక్టుకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. పుట్టపర్తిలో రూ.15,803 కోట్ల పెట్టుబడితో ఫైటర్‌జెట్ల తయారీ కేంద్రం ఏర్పాటు కానుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 7,500 మంది ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఏఎంసీఏ ప్రాజెక్టుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి, పరివర్తనాత్మక జాతీయ కార్యక్రమాల ద్వారా రాష్ట్రాలకు సాధికారత కల్పించడానికి అచంచలమైన నిబద్ధత కనబరుస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి పవన్ కృతజ్ఞతలు తెలియజేశారు. 'రక్షణ, ఏరోస్పేస్, డీప్ టెక్నాలజీ రంగాలలో ఆంధ్రప్రదేశ్ ఒక శక్తి కేంద్రంగా మారే ప్రయాణంలో ఇది ఒక కీలకమైన మైలురాయి. రూ.15,800 కోట్ల పెట్టుబడితో 650 ఎకరాలలో ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ / ఫ్లైట్ టెస్ట్ సెంటర్‌తో పాటు ప్రధాన రక్షణ, డ్రోన్ ఎకోసిస్టమ్ ప్రాజెక్టులను స్థాపించడం అనేది, నవకల్పన ఆధారిత వృద్ధి, వ్యూహాత్మక స్వావలంబన దిశగా ఒక చరిత్రాత్మక ముందడుగు. సాంకేతిక పురోగతిని వేగవంతం చేయడంతో పాటు, 7,500కు పైగా ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని అంచనా. ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి, పరివర్తనాత్మక జాతీయ కార్యక్రమాల ద్వారా రాష్ట్రాలకు సాధికారత కల్పించడానికి అచంచలమైన నిబద్ధత కనబరుస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. భారతదేశ వ్యూహాత్మక రక్షణ వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ పాత్రను బలోపేతం చేయడానికి నిరంతరం మద్దతు ఇస్తున్న కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఏపీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్... పారిశ్రామిక వృద్ధి, ఆవిష్కరణలు, భవిష్యత్తు – సిద్ధ పెట్టుబడుల కోసం తన దార్శనికతను బలోపేతం చేస్తూనే ఉంది' అంటూ ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.

# ప్రశాంతి నిలయం దర్శించుకున్న లోకేశ్



పుట్టపర్తి, నేటిధాత్రి:
శ్రీ సత్యసాయి జిల్లాలో మంత్రి నారా లోకేశ్ రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయాన్ని మంత్రి సందర్శించారు. ప్రశాంతి నిలయంలో లోకేశ్‌కు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం సాయి కుల్వంత్ మందిరంలోని శ్రీ భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు

04లో

# ధరల పెంపుపై భగ్గుమన్న కాంగ్రెస్

## ఇక సైకిలే దిక్కన్న అఖిలేశ్ యాదవ్

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను లీటర్‌కు రూ.3 చొప్పున పెంచుతూ ఆయిల్ కంపెనీలు కీలక నిర్ణయం తీసుకోవడంపై

# పెట్రో ధరల పెంపు అనివార్యం




- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లవి పనీపాటలేని విమర్శలు
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, నేటిధాత్రి:
పెట్రోల్, డీజిల్ ధర పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకుంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పనీపాట లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు

04లో

# పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల

- లీటర్‌పై కనీసంగా రూ.3 పెంపు
- ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఊహించినట్లుగానే దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు శుక్రవారం

04లో

# డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్

## కర్నూలు డ్రోన్ హబ్‌గా రూపుదిద్దుకుంటుంది



హైదరాబాద్, నేటిధాత్రి:
కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. యుద్ధ రంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్‌గా మారిందన్నారు. వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థలో కూడా డ్రోన్ల పాత్ర కీలకమవుతోందని చెప్పారు.
కర్నూలులో 8 డ్రోన్ కంపెనీలతో డ్రోన్ సిటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని తెలిపారు. హెచ్ఎఫ్‌సీఎల్ రూ.1294 కోట్ల పెట్టుబడితో వస్తోందని చెప్పారు. ఆయుధ తయారీలో భారత్ స్వావలంబన దిశగా వేగంగా అడుగులు వేస్తోందన్నారు.
కొన్నేళ్ల క్రితం భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుగా ఉండేదని.. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారాయని చెప్పారు. 2004లో రూ.46 వేల కోట్ల విలువైన రక్షణ తయారీ ఉండగా ప్రస్తుతం అది రూ.1.75 లక్షల కోట్లకు చేరిందన్నారు.

# డబ్బు ఎందుకు అవసరం


▶▶ప్రాథమిక అవసరాల నుంచి భవిష్యత్ భద్రత వరకు డబ్బుదే కీలక పాత్ర...

▶▶ఆర్థిక స్థిరత్వం లేకుంటే కుటుంబాలపై పెరుగుతున్న భారం...

### విద్య, వైద్యం ఖర్చులతో పెరుగుతున్న ఆర్థిక భారం....



**పరకాల, నేటిధాత్రి:** ప్రస్తుతం విద్య,వైద్యం రంగాల్లో ఖర్చులు భారీగా పెరిగాయి.పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలంటే తల్లిదండ్రులు వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది.అలాగే చిన్న అనారోగ్యానికి కూడా ఆసుపత్రుల్లో అధిక వ్యయం అవుతోంది.ఇలాంటి పరిస్థితుల్లో కుటుంబ ఆర్థిక స్థితి బలంగా ఉండాల్సిన అవసరం మరింత పెరిగింది.వ్యవసాయ రంగంలోనూ డబ్బు కీలక పాత్రపోషిస్తోంది.విత్తనాలు,ఎరువులు,పురుగుమందులు, కూలీల ఖర్చులు,యంత్రాల వినియోగం వంటి ప్రతి దశలో రైతుకు పెట్టుబడి అవసరం అవుతోంది.పంట చేతికి వచ్చేవరకు అప్పులపైనే ఆధారపడే పరిస్థితి కనిపిస్తోంది.అలాగే చిన్న వ్యాపారం ప్రారంభించాలన్నా, స్వయం ఉపాధి చేపట్టాలన్నా డబ్బు ప్రధాన ఆధారంగా మారింది.




### భవిష్యత్ భద్రతకు పొదుపు అవసరం

డబ్బు కేవలం ఖర్చుల కోసమే కాదు,భవిష్యత్తు భద్రతకు కూడా అవసరం.అత్యవసర పరిస్థితుల్లో పొదుపు చేసిన డబ్బు కుటుంబానికి అండగా నిలుస్తుంది.

అనారోగ్యం,ప్రమాదాలు,ఉద్యోగ నష్టం వంటి సందర్భాల్లో ఆర్థిక నిల్వలు ఎంతో ఉపయోగపడతాయి. అందుకే చాలామంది బ్యాంకు పొదుపులు,బీమా పాలసీలు,పెట్టుబడులపై దృష్టి పెడుతున్నారు.సమాజంలో ఆర్థికంగా బలమైన వ్యక్తులకు గౌరవం,గుర్తింపు ఎక్కువగా లభిస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.డబ్బు ఉన్నవారికి మెరుగైన అవకాశాలు లభిస్తున్నాయి.అయితే డబ్బు ఉన్నంత మాత్రాన మనిషి గొప్పవాడవడంలేదని,మానవత్వం,మంచితనం,కుటుంబ బంధాలు కూడా అంతే ముఖ్యమని పెద్దలు చెబుతున్నారు.నిపుణుల అభిప్రాయం ప్రకారం డబ్బు సంపాదించడం ఎంత ముఖ్యమో,దాన్ని సక్రమంగా వినియోగించడం కూడా అంతే అవసరం.అక్రమ మార్గాల్లో సంపాదించిన ధనం తాత్కాలిక సౌకర్యాలు కలిగించినా,శాశ్వత ఆనందాన్ని ఇవ్వదని వారు సూచిస్తున్నారు.కష్టపడి,నిజాయితీగా సంపాదించిన డబ్బే మనశ్శాంతిని ఇస్తుందని చెబుతున్నారు.ప్రస్తుతం యువతలో డబ్బు ప్రాధాన్యం మరింత పెరిగింది.మంచి ఉద్యోగాలు,వ్యాపార అవకాశాలు,విదేశీ ఉపాధి కోసం యువత పోటీ పడుతోంది.ఆధునిక జీవనశైలి,సోషల్ మీడియా ప్రభావంతో ఖర్చులు పెరుగుతుండటంతో ఆదాయం పెంచుకోవాలనే ఆలోచన కూడా ఎక్కువవుతోంది.మొత్తంగా చూస్తే డబ్బు మనిషి జీవితాన్ని సులభతరం చేసే ముఖ్యమైన సాధనం.అవసరాలను తీర్చుకోవడం నుంచి భవిష్యత్తును నిర్మించుకోవడం వరకు ప్రతి దశలో డబ్బు కీలక పాత్ర పోషిస్తోంది.అయితే డబ్బుతో పాటు మానవ విలువలు,ఆరోగ్యం,సంబంధాలు,సేవాభావం కూడా సమానంగా ముఖ్యమని సమాజం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది.

# వనపర్తి అభివృద్ధి చేసింది మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

▶▶ఇప్పిటి వరకు రోడ్ల విస్తరణ పనులు పూర్తి చేయంచ లేదు ఎమ్మెల్యే.... ▶▶మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీదర్....



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి పట్టణంలో స్వామి వివేకానంద చౌరస్తా నుండి రాజావారి బంగ్లా పాలిటెక్నిక్ కళాశాల కొత్త బస్టాండ్ రోడ్డు కొత్తకోట రోడ్డు కొల్లాపూర్ రోడ్డు ఇంత వరకు రోడ్లు విస్తరణ పనులు వనపర్తి ఎమ్మెల్యే పూర్తి చేయంచాలేదని మాజీ మున్సిపల్ చైర్మన్ బీ ఆర్ ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీదర్ 33 వ వార్డు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తిరుమల్ ఒక ప్రకటన లో తెలిపారు వనపర్తి లో రోడ్ల విస్తరణ పనులు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి 90 శాతం వనపర్తి ప్రజల కోరిక మేరకు బాధితుల సహకారము తీసుకొని రోడ్డు కటిశీగ్ సెంటర్ డివైడర్ అధునాతన లైటింగ్ సెంటరు లో చెట్లు ఏర్పాటు నల్ల చెరువుదగ్గర జమ్మి చెట్టు తాళ్ల చేరువు సుందరి కరణపాత మార్కెట్ యార్డులో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో షాపుల నిర్మాణం. నియోజకవర్గంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన ఆలోచతో అవసరమైన నిధులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారము తో ప్రజల అవసరాల అభివృద్ధి పనులు పూర్తి చేశారని వారు పేర్కొన్నారు. మంత్రి జుపల్లి ,ఎం.ఎల్.ఏ ప్రారంభించిన డిజిటల్ గ్రంథాలయం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కట్టిచ్చి విషయం వనపర్తి ప్రజలకు తెలుసునని వాకిటి.శ్రీధర్ తిరుమల్ అన్నారు. పత్రికలలో ప్రకటనల ద్వారా ప్రచారం చేసుకుంటున్నారాని వారు విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల విషయములో అరకొర చేస్తూ న్నారని వారు అన్నారు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణలు చేసి ఇస్తున్నారని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయడము లేదనిహామీలు గాలికి వదిలేసారని వారు ఆందోళన వ్యక్తం చేశారు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సాధించిన పథకాలకు ప్రారంభోత్సవాలు చేయడం మాని కొత్త పథకాలు తెచ్చి ప్రజలకు చూపాలని వారు డిమాండ్ చేశారు.

# మల్లక్కపేట గ్రామాన్ని సందర్శించిన ఇంచార్జ్ ఎంపిడిఓ రామకృష్ణ

### పారిశుద్ధ్యం పాటించాలి, ఉపాధి హామీ పనులకు తప్పక హాజరుకావాలి



**పరకాల, నేటిధాత్రి:** పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామాన్ని శుక్రవారం ఇంచార్జ్ ఎంపిడిఓ రామకృష్ణ సందర్శించారు.గ్రామంలోని పలు కాలనీలు,ప్రధాన వీధులు,పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించిన ఆయన గ్రామ ప్రజలతో సమావేశమై గ్రామ సమస్యలు,అభివృద్ధి పనులపై ఆరా తీశారు.గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల అమలు,ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవల గురించి స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.



ఇంటి పరిసరాలు,రహదారులు,కాలనీలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను దూరం చేయవచ్చని తెలిపారు.చెత్తను రోడ్లపై వేయకుండా గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు.అలాగే ప్రభుత్వం చేపడుతున్న ఉపాధి హామీ పనులకు గ్రామ ప్రజలు తప్పనిసరిగా హాజరై ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.గ్రామ అభివృద్ధితో పాటు కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడేందుకు ఈ పనులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి కుటుంబం ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు.గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు,డ్రైనేజీ,రహదారులు, విద్యుత్,పారిశుద్ధ్యం తదితర సమస్యలను నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.సమస్యల పరిష్కారానికి అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.ఇటీవల నిర్వహిస్తున్న సెన్సెస్ కార్యక్రమంపై కూడా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించిన ఆయన ప్రతి కుటుంబం సరైన వివరాలు అందించి అధికారులకు సహకరించాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు జనగణన వివరాలు కీలకమని తెలిపారు.గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు,గ్రామ ప్రజలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొమ్మటి కవిత మధు,పంచాయతీ కార్యదర్శి సుమలత,కారోబార్ అనందరావు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# కార్మికుల శాఖ చలివేంద్రానికి ప్రత్యేక ఆకర్షణ




### కళ్లాపి జల్లి ముగ్గులతో సంప్రదాయ శోభ

**పరకాల, నేటిధాత్రి:**పట్టణంలో వేసవి దాహార్తిని తీర్చేందుకు కార్మికుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాధారణంగా ఏర్పాటు చేసే చలివేంద్రాలకు భిన్నంగా ఈ చలివేంద్రాన్ని సంప్రదాయ పద్ధతిలో అలంకరించడం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.చలివేంద్రం పరిసరాల్లో కళ్లాపి జల్లి చల్లి, రంగురంగుల ముగ్గులతో అలంకరించడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించారు. దారిన వెళ్లే ప్రజలు చలివేంద్రం వద్ద ఆగి చల్లని నీరు సేవించడంతో పాటు అలంకరణను ఆసక్తిగా వీక్షించారు.కార్మికుల శాఖ అధికారులు మాట్లాడుతూ కేవలం ప్రజల దాహార్తిని తీర్చడమే కాకుండా, సంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించేలా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.స్థానికులు ఈ వినూత్న కార్యక్రమాన్ని అభినందిస్తూ, సేవా కార్యక్రమాల్లో ప్రత్యేకతను చాటే ఇలాంటి ప్రయత్నాలు మరింత ప్రోత్సాహకరమని అభిప్రాయపడ్డారు.

# ఎల్ నినో నీడలో మనిషి మంజుల పత్తిపాటి.



**డెస్క్, నేటిధాత్రి:**అడవుల గుండెలో గొడ్డలి గాయంతో స్వచ్ఛమైన చల్లని గాలి ఆవిరి అయిపోయింది..! కాలుష్యపు పొగలు ఎగిసి పక్షుల పాటల మాధుర్యం మాయమైపోయింది..! పచ్చదనం పెరిగితే చల్లని రేపు వస్తుంది అని గ్రహించలేకపోతున్నాం..! పచ్చని పంట పొలాలను వెంచర్లు చేస్తూ... నేలతల్లి శరీరానికి తూట్లు పొడుస్తున్నాం అని గ్రహించలేకపోతున్నాం..! ఎల్ నినో ప్రకృతి శ్వాసలో పుట్టిన అలజడే కాని .. మన పాపాల వేడితో అది ప్రళయగర్జనయి మన మీదకు వస్తుంది..! ఒక వైపు ఎండల తుపాను నేలని కాలుస్తుంటే... మరో వైపు వరదల రాక్షసి ఊర్లను ముంచేస్తుంది ఇది ప్రకృతి కోపం కాదు మనం చేసిన పాపం ప్రళయగర్జనయి మన మీదకు వస్తుంది..! కాబట్టి ఇప్పటికైనా మేలుకో మనిషీ... ఒక మొక్క నాటు... భూమి నవ్వేలా ప్రేమతో మొక్కను కాపాడి... బావితరాల భవిష్యత్తును నిలబెట్టు..! రచన: మంజుల పత్తిపాటి మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ దరఖాస్తుల ఆహ్వానం

▶▶1వ తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తులు....

▶▶జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఈ. ఇందిరా....



**భూపాలపల్లి, నేటి ధాత్రి:** హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (రామంతాపూర్)లో ఒకటవ తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఈ. ఇందిరా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు ఒక సీటు కేటాయించారని. దరఖాస్తూ చేసుకునే ఎస్సీ విద్యార్థిని విద్యార్థులు జూన్ 01 నుండి 2019 నుండి 31.05.2020 మధ్య జన్మించి ఉండాలని పేర్కొన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలవారు రూ.1,50,000/- పట్టణ ప్రాంతాలవారు రూ.2,00,000/- మించరాదన్నారు. అర్హులైన ఎస్సీ విద్యార్థిని విద్యార్థులు ఈ నెల 29 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఎంపిక జూన్ 01 2026న కలెక్టరేట్లో లక్కీడీప్ విదానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు ఫారాలు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయము రూమ్ నెంబర్ ఎఫ్ 3 జిల్లా కలెక్టరేట్ లో లభించును పూర్తి వివరములకు షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయము సంప్రదించగలరు. వారు తెలిపారు

# ఎమ్మెస్ స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలి.




### సిపిఐ నేతలు రమేష్ వెంకటయ్య

**వనపర్తి, నేటిధాత్రి:** పశ్చిమ ఆసియా యుద్ధం జరుగడం వల్ల చమురు ధరలు పెరగడం తో రైతులకు నష్ట పోతున్నారని రైతుల సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య, సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ అన్నారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం 14 పంటల ధరలను పెంచడం జరిగిందని ఆహార పంటలు పప్పు దినుసులు, నూనె గింజలు వాణిజ్య పంటల ధరలను అరకొరగా ధరలు పెంచి మేము రైతులను రైతుల ఆదాయం పెంచినామని చెప్పు కుంటున్నారని వారు అన్నారు ఎమ్మెస్ స్వామినాథన్ సిఫారసులు అమలు జరిగే వరకు ఉద్యమిం చాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో గోపాల్ లక్ష్మీనారాయణ నర్సింహ తదితరులు పాల్గొన్నారని రమేష్ తెలిపారు

# జీవో 17ను రద్దు చేయాలి: బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కాంట్రాక్టర్లు

▶▶కాంట్రాక్టుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్... ▶▶సాంఘిక సంక్షేమ మంత్రికి అసోసియేషన్ వినతిపత్రం....



**హైదరాబాద్, నేటిధాత్రి:** ప్రభుత్వ కాంట్రాక్టుల్లో తమకు అన్యాయం జరుగుతోందని, జీవో నెంబర్ 17ను వెంటనే రద్దు చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కాంట్రాక్టర్ల అసోసియేషన్ డిమాండ్ చేసింది. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మంద శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో మంగళవారం సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్యామ్ సుందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బడా కాంట్రాక్టర్లకే అవకాశం కల్పిస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కాంట్రాక్టర్లకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వంలో చిన్న కాంట్రాక్టర్లకు సమన్యాయంతో దాదాపు 15 నుంచి 20 వేల మందికి ఉపాధి కల్పించారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం చేవెళ్ల, కామారెడ్డి డిక్లరేషన్‌కు విరుద్ధంగా వ్యవహరిస్తూ తమ నోటికాడి బుక్క లాక్కొని అడ్డ కూలీలుగా మార్చే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.



### అసోసియేషన్ డిమాండ్లు:

జీవో 17ను రద్దు చేయాలి. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు న్యాయమైన వాటా కల్పించాలి. చేవెళ్ల, కామారెడ్డి డిక్లరేషన్లను అమలు చేయాలి. జనాభా ప్రాతిపదికన కాంట్రాక్టుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి. రాష్ట్ర కాంట్రాక్టులను తెలంగాణ కాంట్రాక్టర్లకే ఇవ్వాలి. ఎంఎస్ఎంఈ, కుటీర పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ వర్గాల కాంట్రాక్టర్లకు ఈఎండీ, సెక్యూరిటీ డిపాజిట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి. టెండర్ నిబంధనలు సులభతరం చేసి చిన్న కాంట్రాక్టర్లు పాల్గొనేలా చేయాలి. ప్రీ బిడ్డింగ్ మీటింగ్‌లకు ఎంట్రీ ఫీజులు రద్దు చేయాలి. స్థానిక కాంట్రాక్టర్లకు ప్రాధాన్యం ఇచ్చే నిబంధనలు రూపొందించాలి. కాంట్రాక్టుల్లో పారదర్శకత, సమాన అవకాశాలు కల్పించాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కోఆపరేటివ్ సంస్థల ద్వారా కాంట్రాక్టులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ బాధ్యులు అబ్రార్ హుస్సేన్, నర్రా నిర్మల, సిఆర్ఓ శనిగరం శ్రీనివాస్, మారపెల్లి మనోజ్, రుద్రావరం సునీల్, బొట్ల కార్తీక్,సిఆర్ఓ రామ్ చందర్, బొట్ల ప్రశాంత్, ఈసంపల్లి రాజు, దుదేలా సిద్ధు, అంబాల అఖిల్,మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మాదన్నపేట చెరువు కట్టపై విద్యుత్ లైన్ పనుల ప్రారంభం



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట చెరువు కట్టపై శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం నుండి కంఠ మహేశ్వర స్వామి ఆలయం వరకు నూతన ఎల్.టి విద్యుత్ లైన్ ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. 16వ వార్డు కౌన్సిలర్ బానోత్ నవీన్ నాయక్, 1వ వార్డు కౌన్సిలర్ కొత్తకొండ మేఘన శ్యామ్ రాజ్ ముఖ్య అతిథులుగా హాజరై పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ... మాదన్నపేట, నాగుర్లపల్లి, పర్ష నాయక్ తండా గ్రామ ప్రజల దశాబ్దాల కాలం నాటి సమస్యకు నేటితో శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. ప్రతి ఏటా ఇక్కడ జరిగే మహా శివరాత్రి ఉత్సవాలకు విద్యుత్ దీపాలు లేకపోవడం వల్ల, భక్తులు చీకట్లోనే తీవ్ర ఇబ్బందులు పడేవారని గుర్తుచేశారు. ఈ ఎల్.టి లైన్ ను కంఠమహేశ్వర స్వామి ఆలయం వరకు మంజూరు కొరకు మాదన్నపేట, నాగుర్లపల్లె గౌడ సంఘాల కృషి ఎంతో అభినందనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జిసిసి డైరెక్టర్ కొర్ర రాజన్న నాయక్, మాజీ ఎంపిటిసి మచ్చిక నరసయ్య, గౌడ సంఘం నాయకులు గాదుగోని సుదర్శన్, వేముల చంద్రమౌళి గౌడ్, నాతి శ్రీను, మేడేపల్లి ప్రసాద్, మచ్చిక సతీష్, పల్లె ప్రశాంత్, తనుగుల విష్ణు, నాతి రమేష్, ఎన్పీడీసీఎల్ లైన్ మాన్ విష్ణు, జూనియర్ లైన్మెన్ ప్రశాంత్, హెల్పర్ రాజేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.


# ఆవిష్కరణలు మానవ ఆకాంక్షలచే నిర్దేశించబడాలి




### వ్యవస్థాపకులు అండ్ ఛాన్సలర్ డాక్టర్ సిహెచ్ . వి . పురుషోత్తం రెడ్డి .

**చేవెళ్ల, నేటిధాత్రి:** మొయినాబాద్ మండలం హిమాయత్‌నగర్‌లోని చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగడేటా ఇంటెగ్రిటీ వెరిఫికేషన్ అండ్ హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ ఎనేబుల్డ్ ఇంట్రుషన్ డిటెక్షన్ ఇన్ క్లౌడ్ కంప్యూటింగ్ ఎన్విరాన్మెంట్స్ పరిశోధనలో ఎన్ .సవితకు విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు అండ్ ఛాన్సలర్ డాక్టర్ సిహెచ్ . వి . పురుషోత్తం రెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ రంగంలో పరిశోధన దేశాభివృద్ధికి కీలకమని, క్లౌడ్ కంప్యూటింగ్ పరిసరాలలో డేటా సమగ్రత ధృవీకరణ మరియు హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ ద్వారా చొరబాటును గుర్తించడం అనే అంశం పరిశోధనపై సవితను అభినందించారు. సిద్ధాంతంపై డాక్టర్ ఈ . సాయి కిరణ్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసి ఈ ఘనతను సాధించారు. పరిశోధనలు దేశానికి గర్వకారణమే కాకుండా భవిష్యత్ అభివృద్ధికి బలమైన పునాదిని ఏర్పరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ సెక్రటరీ – కం – కరెస్పాండంట్ సిహెచ్ . సువర్ణ దేవి, డైరెక్టర్ అండ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, డాక్టర్. సిహెచ్ . సాత్విక రెడ్డి , వైస్ ఛాన్సలర్ ఆచార్య జి . శంకర్ లింగం, రిజిస్ట్రార్ ఆచార్య, యం. రవీందర్ , డీన్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆచార్య క్రిస్టోఫర్ , డీన్ అడ్మినిస్ట్రేషన్ ఆచార్య ఏ. రాజు, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆచార్య ఎం. జగదీశ్వర్ , పరీక్షల కంట్రోలర్ ఆచార్య బి. రాజేందర్ రెడ్డి , డిప్యూటీ కంట్రోలర్ (పరీక్షల ) ఆచార్య . ఈ . జగదీష్ కుమార్ , విభాగాధిపతి (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్) డాక్టర్ ఈ. అరవింద్ రెడ్డి , డాక్టర్ కె . సతీష్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గాదె రాంబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



**నడికూడ, నేటిధాత్రి:** ఇటీవల రేగొండ మండలంలో జరిగిన కారు ప్రమాదంలో గాయపడి హనుమకొండలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నడికూడ మండల కేంద్రానికి చెందిన ఊర మౌనిక,హన్విత, మాదారపు భాస్కరరావు, మమత,ఒరగంటి సంధ్యారాణి లను పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు,వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ అధైర్యపడొద్దు మీకు మేము అండగా ఉంటాం అని భరోసా ఇచ్చి,అలాగే ప్రమాదం ఎలా జరిగిందనే విషయాన్ని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు, సుధాటి వెంకటేశ్వరరావు, మండలం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సికెఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా “మన గ్రంథాలయ జ్ఞానోత్సవం”



**వరంగల్, నేటిధాత్రి:** సి.కె.యం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వరంగల్‌లో తెలంగాణ ప్రభుత్వం మరియు కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న “99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక” కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో “మన గ్రంథాలయ జ్ఞానోత్సవం” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ. ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయపాల్ రెడ్డి, బిల్లాల శివుడు రచించిన పుస్తకాలను ఆవిష్కరించి వారిని ఘనంగా సన్మానించారు. అలాగే ఉత్తమ గ్రంథాలయ వినియోగదారులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. గ్రంథాలయ సేవల విశిష్టతను తెలియజేసే విధంగా ప్రత్యేక బ్యానర్, పుస్తక ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు పోటీ పరీక్షల కోసం కూడా గ్రంథాలయాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రంథాలయంలో లభ్యమయ్యే పుస్తకాలు, ఈ-వనరులు విద్యార్థులు మరియు అధ్యాపకులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.




అమెరికాకు చెందిన సేవ స్ఫూర్తి ఫౌండేషన్ ఎన్‌జీఓ ద్వారా గ్రంథాలయానికి రూ. 10 వేల విలువైన పుస్తకాలను అందించేందుకు మేనేజర్ గొల్లపల్లి రత్నాకర్ సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గ్రంథపాలకులు ఎస్. అనిల్ కుమార్‌ను ప్రిన్సిపాల్ అభినందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డాక్టర్ కె.ఎల్.వి. వరప్రసాద్ రావు, డాక్టర్ బి. విజయపాల్ రెడ్డి, ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ సతీష్ కుమార్, అయేషా, ఎస్. వెంకటేశ్వర్లు, బిల్లాల శివుడు, ఏ. హరిబాబు, స్రవంతి, సుమన్, అంజయ్య, రాజేష్, నాగరాజు, కళాశాల సూపరింటెండెంట్ జి. శ్రీనివాస్, గ్యానేశ్వర్, పాషా, జమున, సరిత, సురేష్, రామరాజు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధరలు రైతులకు నిరాశ కలిగించాయి



**నడికూడ,నేటిధాత్రి:** కేంద్ర ప్రభుత్వం 2026-27న ఖరీఫ్ సీజన్‌కు ప్రకటించిన కనీస మద్దతు ధరలు (ఎంఎస్‌పీ) రైతులకు తీవ్ర నిరాశ కలిగించాయని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయానికి అవసరమైన ఎరువులు,విత్తనాలు,డీజిల్, కార్మిక చార్జీలు, పురుగుమందుల ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రకటించిన ఎంఎస్‌పీలు రైతుల పెరిగిన పెట్టుబడి ఖర్చులకు ఏమాత్రం సరిపోవని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సంపూర్ణ ఉత్పత్తి వ్యయం (సి2)పై 50 శాతం లాభం కలిపి మద్దతు ధర నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరి పంట క్వింటాల్‌కు కేవలం రూ. 72 మాత్రమే పెంచడం, మొక్కజొన్నకు కేవలం రూ. 10 పెంపు చేయడం రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పత్తి,కందిపప్పు,సోయాబీన్ వంటి పంటలకు కూడా ప్రకటించిన పెంపులు తగినంతగా లేవని అన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం,వాస్తవానికి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో విఫలమైందని పేర్కొన్నారు. కేవలం ధరలు ప్రకటించడం సరిపోదని, రైతులు పండించిన పంటలను ప్రభుత్వ సంస్థల ద్వారా పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పత్తి పంటకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా వరి,ఇతర పంటలకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా వెంటనే మద్దతు ధరకు కొనుగోళు చేయడం వలన రైతులకు న్యాయం జరుగుతుందని వరికెల కిషన్ రావు స్పష్టం చేశారు.

# మహిళల స్వయం ఉపాధికి నైపుణ్య శిక్షణలు దోహదం




మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామనంద్....నర్సంపేటలో ఉచిత టైలరింగ్, మగ్గం శిక్షణ ప్రారంభం, 70 మందికి సర్టిఫికెట్ల పంపిణీ.....




**నర్సంపేట, నేటిధాత్రి:** మహిళల స్వయం ఉపాధికి నైపుణ్య శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని నర్సంపేట పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ పెండం శ్రీలక్ష్మి రామానంద్ అన్నారు. శుక్రవారం ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ సహకారంతో, ప్రతిభా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నర్సంపేట విస్డం స్కూల్ ఆవరణలో ఉచిత టైలరింగ్, మగ్గం శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవం, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. సంస్థ డైరెక్టర్ సహాయ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్పర్సన్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. ఉపాధి అవకాశాలు లేక మహిళలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం వల్ల పిల్లలతో పాటు వారికి అనేక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. అటువంటి పరిస్థితిని నివారించేందుకు నైపుణ్య శిక్షణలు ఇవ్వడం ద్వారా మహిళలు స్వయం ఉపాధి మార్గాలను ఏర్పరచుకుని స్వయంసౌలంభన సాధిస్తారని తెలిపారు. ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బత్తుల కరుణ మాట్లాడుతూ.. బాల్య వివాహాల నిర్మూలన, బాలల అక్రమ రవాణా, లైంగిక దాడుల నివారణ, మహిళా సాధికారత కోసం సంస్థ ఉపాధి ఆధారిత శిక్షణలు ఇస్తోందని తెలిపారు. మహిళలు, పిల్లలపై హింస లేకుండా ఉండడమే లక్ష్యమని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ ఎం.అజయ్ కుమార్, కౌన్సిలర్లు జూలూరి రోజారాణి, రామోజీ రోజారాణి, వేల్పుల శ్రీలత, ఏసీడీపీఓ జ్యోతి, ట్రైనర్లు శ్వేత, సంధ్య, షరీఫా, ప్రతిభా సేవా సంస్థ కార్యదర్శి గిరిగాని సుదర్శన్ గౌడ్, స్వయంకృషి సేవా సంస్థ కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్, బోయిన వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సుమారు 70 మంది మహిళలు పాల్గొన్నారు. మగ్గం, టైలరింగ్ శిక్షణకు సామాగ్రిని ఉచితంగా అందజేశారు. గతంలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.

# ఎన్ ఎస్ ఆర్ చేతుల మీదుగా పాట సి.డి ఆవిష్కరణ.




**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండలం కేంద్రంలోని తిరుమలపూర్ గ్రామానికి చెందిన దాసారపు నరేష్ రచించిన మరిచేపోయావా మనసా మారిపోయావా పాట ను ఎన్ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత నాయినేని సంపత్ రావు చేతుల మీదుగా పాట ఆవిష్కరణ జరిగింది అనంతరం సంపత్ రావు గారు మాట్లాడుతూ సమాజంలో పాట ఎంతో చైతన్యవంతమైనది, పాటతోనే ఈ లోకాన్ని మార్చవచ్చునీ ప్రేమ పేరుతో ఎందరో జీవితాలు ఆగమై పోతున్నాయని హత్యలు,అత్యాచారాలు జరుగుతున్నాయని క్షణికావేశంలో ప్రాణాలు తీసుకుంటున్నారని అసలైన ప్రేమకు అర్థం తెలియని ప్రేమికులు ఎందరో ఉన్నారని, తెలిసి తెలియని వయసులో ప్రేమలో పడి జీవితాలు ఆగం చేసుకోవద్దని కన్న తల్లిదండ్రులను మోసం చేయద్దని అన్నారు నరేష్ ఇంకెన్నో జానపద చైతన్య గీతాలు రాసి పాడాలని మంచి పేరుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఊరుగొండ గ్రామ సర్పంచ్ పోలేపాక శ్రీనివాస్, పోలేపాక ప్రశాంత్, దామెర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల సుధాకర్, గాయకులు మధు మాందారిపేట్ ,గాయకులు పుల్ల ప్రతాప్, గాయిని రోజా తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపును ఉపసంహరించాలి

మోడీ ప్రభుత్వ విధానాలతో ప్రజలపై పెరిగిన భారం.....ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్




**నర్సంపేట, నేటిధాత్రి:** కేంద్ర మోడీ ప్రభుత్వ వినాశనకర విధానాలతో ప్రజలపై మోయలేని భారాలు పడుతున్నాయని, పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. మంగళవారం నర్సంపేట పార్టీ కార్యాలయంలో డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పొదుపు చర్యలు పాటించాలని చెప్తూనే గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచడం సమంజసం కాదన్నారు. నల్లధనం వెలికి తీస్తామని, పేదలకు రూ. 15 లక్షలు ఇస్తామని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, ధరలు తగ్గిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అమెరికా ట్రంప్ విధానాలకు వత్తాసు పలుకుతూ ప్రపంచ అశాంతికి కారణమవుతున్నారని, ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. ధరల పెంపుతో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి 70 శాతం మంది ప్రజలు కనీస అవసరాలు తీర్చుకోలేని స్థితికి చేరుకుంటారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని, లేకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. పెరిగిన ధరలను నిరసిస్తూ ఎక్కడికక్కడ నిరసనలు తెలియజేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు, వంగల రాగసుధ, కొత్తకొండ రాజమౌళి, సింగతి మల్లికార్జున్, కేశెట్టి సదానందం, కలగొట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ‘మన గ్రంథాలయం జ్ఞానోత్సవం



పోటీ పరీక్షల సెల్‌కు రూ.50 వేల పుస్తకాలు, రీడింగ్ చైర్స్ అందజేసిన డాక్టర్ రవీందర్ చౌకిదార్

**నర్సంపేట, నేటిధాత్రి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో ‘మన గ్రంథాలయం-జ్ఞానోత్సవం’ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన, గ్రంథపాలకుడు ఆర్.గణేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మహబూబాబాద్ మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్, సుశ్రుత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఎం.రవీందర్ చౌకిదార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెల్‌కు రూ. 50 వేల విలువైన పుస్తకాలు, రీడింగ్ చైర్స్ అందజేసి విద్యార్థుల భవిష్యత్తుకు తన వంతు సహకారం అందించారు. గ్రంథాలయంలో ప్రత్యేక పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయగా విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. విద్యార్థిని హర్షిని రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించి అభినందించారు. గ్రంథాలయాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని బెస్ట్ రీడర్‌గా నిలిచిన బెత్తం అఖిలను సన్మానించారు. ప్రిన్సిపల్ మల్లం నవీన్ మాట్లాడుతూ గ్రంథాలయం విద్యార్థుల జ్ఞానానికి నిలయమని, పుస్తక పఠనంతో ఆలోచనా శక్తి, విశ్లేషణా సామర్థ్యం, వ్యక్తిత్వ వికాసం పెరుగుతాయన్నారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే పుస్తకాలతో స్నేహం అవసరమన్నారు. ముఖ్య అతిథి డాక్టర్ రవీందర్ చౌకిదార్ మాట్లాడుతూ పుస్తకాలు మనిషి జీవితాన్ని మార్చగల గొప్ప మిత్రులని, చదివే అలవాటు ఉన్న విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు జీవిత చరిత్రలు, విజ్ఞాన శాస్త్రం, పోటీ పరీక్షలు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు చదవాలని సూచించారు. భవిష్యత్తులో కళాశాల గ్రంథాలయ అభివృద్ధికి, పోటీ పరీక్షల పుస్తకాలకు తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్. కందాల సత్యనారాయణ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కోఆర్డినేటర్ ఎస్.కమలాకర్, అసిస్టెంట్ లైబ్రేరియన్ లావణ్య, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గంప సాంబలక్ష్మికి మోకుదెబ్బ రమేష్ గౌడ్ నివాళులు



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణంలోని గంప రాజేశ్వర్ గౌడ్ సతీమణి సాంబలక్ష్మి దశదిన ఖర్మ కార్యక్రమం గురువారం పద్మశాలి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై సాంబలక్ష్మి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రమేష్ గౌడ్ సాంబలక్ష్మి భర్త రాజేశ్వర్ గౌడ్ కుమారులు రవీందర్ నాద్ గౌడ్, రఘునాద్ గౌడ్,కృష్ణమూర్తి గౌడ్ లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి,మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్,రామగోని సుధాకర్ గౌడ్,జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్,చెన్నారావుపేట మండలం మోకుదెబ్బ అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్,జిల్లా కోశాధికారి మర్ద గణేష్ గౌడ్,గౌడ్,నర్సంపేట మోకుదెబ్బ మండల అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్,కృష్ణమూర్తి గౌడ్,తండ వెంకన్న గౌడ్,రవితేజ గౌడ్,గౌడ్,బొమ్మగాని శ్యాం కుమార్ గౌడ్,బోడిగే శ్రీ కాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీక్ పై యువజన కాంగ్రెస్ ధర్నా



**భూపాలపల్లి, నేటిధాత్రి:** నీట్ పేపర్ లీక్ పై జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని యువజన కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యువజన కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్ మాట్లాడుతూ “గత 10 సంవత్సరాల్లో వరుసగా(89సార్లు )జరుగుతున్న పేపర్ లీక్‌లు కేంద్ర ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని ... విద్యార్థుల కష్టం, తల్లిదండ్రుల ఆశలు, యువత భవిష్యత్తును బీజేపీ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా నాశనం చేస్తోందని... దేశంలో చదువుకునే విద్యార్థులకు భద్రత ఇవ్వలేని ప్రభుత్వం అధికారంలో ఉండే అర్హత కోల్పోయిందని” అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు..ఎన్‌టిఏ స్వయంగా పేపర్ లీక్ జరిగినట్లు అంగీకరించి పరీక్షను రద్దు చేయడం దేశ విద్యా వ్యవస్థకు మచ్చ అని అన్నారు.... పేపర్ లీక్ మాఫియాకు అండగా నిలుస్తున్న శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచుల మహేశ్, రేగొండ మండల అధ్యక్షులు కోయిలా క్రాంతి చిట్యాల మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, శాయంపేట మండల అధ్యక్షులు సాదు నాగరాజు టేకుమట్ల మండల అధ్యక్షులు కొలుగూరి అనిల్ మొగుళ్ళపల్లి మండల ఉపాధ్యక్షులు మెరుగు సురేష్ గౌడ్ యువజన కాంగ్రెస్ నాయకులు, బోయినీ మధుకర్,బొమ్మ కిరణ్, పున్నం ప్రవీణ్,కీర్తి రాజు, మేకల శివ,మహేశ్ , గట్టు కుమార్,నాగరాజు, నరేందర్ రెడ్డి, సుమన్, రాజకుమార్, సురేష్, శ్రీను, హరీష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ములో 10 వతరగతిలో 585 మార్కులు సాధించిన




పేద విద్యార్థిని సన్మానించిన....మాజీ మున్సిపల్ కౌన్సిలర్ డాక్టర్ సతీష్...

**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రనికి చెందిన పేద మైనార్టీ కుటుంబం మొహమ్మద్ కూతురు మరియా జీనత్ 10 వ తరగతి పరిక్షలలో 585 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్ర ములో టాప్ ర్ గా అత్యధిక మార్కులు వచ్చిన సందర్భంగా వారి నివాసంలో విద్యార్థి కి సన్మానము మాజి మున్సిపల్ కౌన్సిలర్ అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ సతీష్ యాదవ్ చెప్పారు పేద మైనారిటీ కుటుంబానికి చెందిన విద్యార్థిని తెలంగాణ టాప్ లో నిలబడడం వనపర్తికి గర్వకారణమని అన్నారు పేద విద్యార్థులు10వతరగతి ఇంటర్ పాలిసెట్ లో విద్యార్థులవివరాలుమాదృష్టికి తీసుకురావాలని వారికి సన్మానం చేస్తామని సతీష్ తెలిపారు ఈకార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారని ఆయన చెప్పారు.

# పంట అవశేషాల నిర్వహణ పె అవగాహన




పర్యావరణాన్ని,సారవంతం కాపాడండి

**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలం హుస్సే న్ పల్లి గ్రామంలో రైతు ముంగి ట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని పంట అవ శేషాల నిర్వహణ, నేల సార సంరక్షణ, పర్యావరణ పరి రక్షణపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ డా. బి. విద్యాధర్ ,మండల వ్యవ సాయ అధికారి ప్రియదర్శిని మాట్లాడుతూ వరి మరియు మొక్కజొన్న పంటల కోతల అనంతరం రైతులు పంట అవశేషాలను తగులబెట్ట కుండా, వాటిని నేలలో కలిపి భూమి సారాన్ని పెంచుకోవా లని సూచించారు. పంట అవ శేషాలను కాల్చడం వల్ల నేల లోని సేంద్రియ కార్బ న్ తగ్గిపో వడం, సూక్ష్మజీవుల నష్టం, పోషకాల హ్రాసం జరుగుతుం దని తెలిపారు. ముఖ్యంగా నత్రజని, భాస్వరం, పొటాష్, గంధకం వంటి ముఖ్య పోష కాలు నష్టపోతాయని వివరిం చారు. పంట అవశేషాలను త్వరగా కుళ్లించేందుకు ఎస్ ఎస్ పి యూరియా పద్ధతి, పూసా డీకంపోజర్, ఎన్ సి ఓ ఎఫ్ ఘాజియాబాద్ వేస్ట్ డీకం పోజర్ మరియు ట్రైకోడెర్మా వంటి జీవ డీకంపోజర్ల విని యోగంపై రైతులకు ప్రయోగిక సూచన లు అందించారు. డా బి.సిద్ధార్థ్ నాయక్, టీచింగ్ అసోసియేట్ మాట్లాడుతూ రైతులు పంట అవశేషాల దహనాన్ని పూర్తిగా నివా రించి, సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంబించా లని కోరారు. ఏఈఓ జ్యోత్స్న కూడా రైతులకు ప్రభుత్వ పథకాల ద్వారా లభించే సాంకేతిక సహాయంపై వివరిం చారు. ప్రజ్వల్ ఎన్‌జీఓ ఫీల్డ్ ఆఫీసర్ భానుమతి గ్రామ స్థాయిలో రైతులకు నిరంతర మార్గదర్శకత్వం అందిస్తు న్నట్లు తెలిపారు. గ్రామ సర్పం చ్ సుధాకర్ రావు రైతులు శాస్త్రవేత్తల సూచన లను ఆచరణలో పెట్టి గ్రామాన్ని ఆదర్శ వ్యవసాయ గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో రైతులు, వరంగల్ వ్యవసాయ కళాశా ల విద్యార్థులు నవ్య, శైలు పాల్గొన్నారు

# భక్తి శ్రద్ధలతో శ్రీ సుదర్శన నరసింహ మహాయాగం..

**నీలం మధు కవిత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు..**



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** నీలం మధు - కవిత దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ లోని ఆయన నివాసంలో నిర్వహించిన శ్రీ సుదర్శన నరసింహ హవన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. లోక కల్యాణార్థం, ఆయురారోగ్య ఐశ్వర్య సిద్ధి కోసం చేపట్టిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం శు



క్రవారం ఉదయం 10 గంటలకు వేద పండితుల మంత్రోచ్చారణలతో ఘనంగా ప్రారంభమైంది. శాస్త్రోక్తంగా సాగిన ఈ మహోత్సవంలో భాగంగా తొలుత ఏ కార్యమైనా విఘ్నాలు లేకుండా సాగాలని కోరుతూ విశ్వక్సేన ఆరాధనను నిర్వహించారు. అనంతరం పూజా ద్రవ్యాలను, ప్రాంగణాన్ని పవిత్రం చేస్తూ పుణ్యాహవాచనం జరిపారు. ఈ వేడుకలో ప్రధాన ఘట్టమైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి అభిషేకం నేత్రపర్వంగా సాగింది. పంచామృతాలు, పవిత్ర జలాలతో స్వామివారిని అభిషేకించిన వేద పండితులు, అనంతరం ప్రధాన కుంభారాధన నిర్వహించి దైవ శక్తిని కలశంలోకి ఆహ్వానించారు. కార్యక్రమ పరాకాష్ఠగా శ్రీ సుదర్శన నరసింహ మహా యాగాన్ని వైభవంగా తలపెట్టారు. హోమ గుండంలో హవిస్సులను సమర్పిస్తూ, లోకంలోని సకల పీడలు తొలగి శాంతి సౌఖ్యాలు వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు చేశారు. తమ వివాహ వార్షికోత్సవం రోజున ఆధ్యాత్మిక మార్గంలో ఈ యాగం నిర్వహించిన నీలం మధు - కవిత దంపతులను విచ్చేసిన అతిథులు, బంధుమిత్రులు అభినందించారు.



# కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన పెద్దపల్లి రమాదేవి విరాట్ చారి దంపతులు తమ 37వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా దాన బస్తాలను అందజేశారు. మొదట ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. కోటగుళ్ళ గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# అన్నదాతలను నిలువునా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే గండ్ర




**గణపురం, నేటిధాత్రి:** జిల్లాలో అధికారులు,రైస్ మిల్లర్లు కుమ్మక్కై అన్నదాతలను నిలువునా ముంచుతున్నారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గణపురం మండలం,చెల్పూర్ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి,అక్కడ పేరుకుపోయిన ధాన్యం నిల్వలను పరిశీలించారు.కల్లాల్లో వడ్లు ఆరబోసి రైతులు వారాల తరబడి ఎదురుచూస్తున్నా, కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగడంపై మండిపడ్డారు.ఈ మేరకు రైతుల సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి త్వరితగతిన కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని కోరారు.మరో వైపు మిల్లర్లతో చేతులు కలిపిన అధికారులు కావాలనే కొనుగోళ్లలో జాప్యం చేస్తూ రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఎటువంటి కొర్రీలు లేకుండా వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని,రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.

# తినక తప్పదు కొనక తప్పదు అనే నిస్సహాయ స్థితిలో సామాన్యుడు..!



**జహీరాబాద్, నేటిధాత్రి:** నిత్యం మారుతున్న ధరల పట్టిక సామాన్యుడి గుండె చప్పుడును పెంచుతోంది. నిన్న బంగారం, వెండి. నేడు పెట్రోల్, డీజిల్, గ్యాస్. రేపు పప్పులు, ఉప్పులు. ఇలా ఒకదాని వెంట ఒకటి పోటీ పడి పెరుగుతుంటే, సామాన్యుడి బ్రతుకు బండి ముందుకు సాగడం కాదు కదా, ఉన్నచోటే కుప్పకూలిపోయేలా ఉంది.ఆగని ధరల చక్రం పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం అంటే కేవలం వాహనాల ఖర్చు పెరగడం మాత్రమే కాదు.రవాణా ఖర్చులు పెరిగి, పొలంలో పండే కూరగాయల నుండి ఫ్యాక్టరీలో తయారయ్యే వస్తువుల వరకు ప్రతిదీ భారమవుతుంది. ఇది ఒక చైన్ రియాక్షన్. సామాన్యుడి జేబుకు చిల్లు పడటం ఇక్కడే మొదలవుతుంది. ఆదాయం స్థిరం ఖర్చులు అనంతం ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబం ఆదాయం ఏడాదికి ఒకసారి పెరుగుతుందో లేదో తెలియదు కానీ, ఖర్చులు మాత్రం నెలకు రెండుసార్లు మారుతున్నాయి.సామాన్యుడికి ఆడపిల్ల పెళ్లి ఒక కలగా మారుతోంది. ఇంధనభారం వల్ల ఆఫీసుకో, పనికో వెళ్లడం ఒక విలాసంగా మారుతోంది.నిత్యావసరాలు ప్లేటులో అన్నం తగ్గుతోంది, ఆందోళన పెరుగుతోంది.బ్రతుకు పోరాటం"తినక తప్పదు.. కొనక తప్పదు అనే నిస్సహాయ స్థితిలో సామాన్యుడు ఉన్నాడు.పండగలు, పబ్బాలు పక్కన పెట్టి, కేవలం కడుపు నింపుకోవడానికే రోజంతా కష్టపడాల్సి వస్తోంది. ఆదా అనే పదానికి అర్థం మారిపోయి, అప్పు అనే పదం జీవితంలో భాగమైపోతోంది.ప్రభుత్వం గణాంకాలు చూపిస్తుంది, కానీ సామాన్యుడు తన ఖాళీ జేబును చూసుకుంటాడు. అభివృద్ధి అంటే కేవలం అంకెల్లో ఉండటం కాదు, ఒక సగటు మనిషి తన కనీస అవసరాలను గౌరవప్రదంగా తీర్చుకోగలగడం.అన్నీ పెరుగుతున్నాయి ఒక్క సామాన్యుడి సహనం, ఆశ తప్ప.ఇలాగే కొనసాగితే, విలాసాల మాట దేవుడెరుగు, కనీస అవసరాల కోసమే మనిషి తన ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి వస్తుంది.వ్యవస్థలు మారాలి, ధరలు అదుపులోకి రావాలి. లేదంటే 'బ్రతుకు బండి' చక్రాలు ఊడిపోయి మధ్యలోనే ఆగిపోయే ప్రమాదం ఉంది.

# యథేచ్ఛగా చౌక బియ్యం అక్రమ రవాణా.. పట్టించుకోని అధికారులు...




**జహీరాబాద్, నేటిధాత్రి:** పేద, మధ్యతరగతి ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి మర ఆడించి పంపిణి చేస్తున్న సన్న బియ్యంను కొందరు అక్రమ సంపాదన కోసం పక్కదారి పట్టిస్తున్నారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టడంలో రేషన్ డీలర్లు కీలక పాత్ర పోషిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో పేద ప్రజలకు చేరవలసిన సన్నబియ్యం వనపర్తి, రాయచూర్ ప్రాంతాలకు తరలి వెళ్తున్నాయి. రేషన్ బియ్యం అక్రమ వ్యాపారులకు కాసుల వర్షం కురిపిస్తోంది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన బియ్యాన్ని అడ్డూ అదుపు లేకుండా కర్ణాటక ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారాన్ని అరికట్టాల్సిన నిఘా సంస్థలు సైతం కనీసం పట్టించుకోవటం లేదనే విమర్శలు వస్తున్నాయి. పోలీసులు, టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో అక్రమార్కులకు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది.

**రేషన్ దుకాణాల నిర్వహణ ఇష్టారాజ్యం.....** జహీరాబాద్ నియోజకవర్గం లో రేషన్ దుకాణాల నిర్వహణ ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నది. పేరు ఒకరిదైతే నిర్వహణ మరొకరు చేస్తూ రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేషన్ దుకాణం దక్కించుకున్న డీలర్, వివిధ కారణలతో తొలగించిన డీలర్ల స్థానంలో కేటాయించిన ఇన్చార్జీలు మాత్రమే సరుకులు పంపిణీ చేయాలి. అలా కాకుండా బినామీలు నిర్వహిస్తూ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. దీనికి తోడు డీలర్లకు మాత్రమే తెలియాల్సిన ఈ-పాస్ మిషన్ల కీ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా బినామీల చేతుల్లోకి వెళ్లాయి. దీంతో వారే ఓపెన్ చేసి బియ్యం పంపిణీ చేస్తున్నారు. రేషన్ దుకాణాలపై పర్యవేక్షణ లేకపోవడంతో బినామీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. జిల్లాలో బినామీ డీలర్లు కీ రోల్ పోసిస్తున్నట్లు సమాచారం. ఉన్నతాధికారులు స్పందించి పేదల బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





**రేషన్ షాపుల వద్ద కొనుగోలు....** రేషన్ అక్రమ వ్యాపారంలో డీలర్లు కీలకపాత్ర పోషిస్తున్నారు. రేషన్ షాప్ వద్దనే కస్టమర్ల నుంచి కేజీ 15 రూపాయలు చొప్పున కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన బియ్యాన్ని కేజీ 20 రూపాయల చొప్పున మధ్యవర్తులకు విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. మధ్యవర్తుల నుంచి కొనుగోలు చేసిన బియ్యాన్ని అక్రమార్కుల ద్వారా రాత్రి సమయంలో వాహనాలతో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రేషన్ కొనుగోలు చేసిన రేషన్ బియ్యంను పలు ప్రాంతాలలో డంప్ చేసి అక్కడి నుంచి బొలేరో, డీసిఎం, ఇతర వాహనాలలో రాత్రి వేలలో అక్రమార్కుల ద్వారా వివిధ వాహనాలలో తరలిస్తున్నారు.డీలర్ల నుంచి సేకరించిన రేషన్ బియ్యంను మోటార్ల సైకిళ్ల మీద తీసుకెళ్లి పట్టణంలో నిల్వచేస్తున్నారని, జహీరాబాద్ మొగుడంపల్లి కోహిర్ న్యాల్కల్ ఝరాసంగం మండలాలకు చెందిన అక్రమార్కులకు డంప్ కేంద్రాల నుంచి రూ.20 చొప్పున విక్రయిస్తున్నారు. రాత్రి వేళలో పోలీసుల గస్తీ ఉన్న అక్రమార్కులకు పోలీసులు వ్యాపారానికి సహకరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాలను పట్టుకుని వదిలినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేజీకి 25 రూపాయల చొప్పున కర్ణాటకలో విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి సమయంలో వాహనాలను తరలించేందుకు కొందరు వ్యక్తులు ప్రత్యేకంగా నియమించినట్లు తెలుస్తుంది. ప్రభుత్వం రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండా పోతుందని పట్టణవాసులు పేర్కొంటున్నారు. పట్టణ డీలర్ ల పై నిఘా ఉంచి రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**అక్రమ రవాణాకు ఈ పాయింట్లే కీలకం....** జహీరాబాద్ నియోజకవర్గ పట్టణంతో పాటు ఆయా మండలాల మండలంలో పలు పాయింట్లు కీలకంగా మారాయి. మండల కేంద్రాలలో అక్రమార్కులు, మధ్యవర్తుల, డీలర్ల నుంచి రాత్రి వేళల్లో బియ్యం అక్రమ రవాణా జరుగుతోంది. నిత్యం పదుల సంఖ్యలో బొలెరో వాహనాల్లో ఈ బియ్యం రవాణా కొనసాగుతోంది. గ్రామాల్లో సేకరించిన బియ్యాన్ని ఆయా గ్రామాలలో పాయింట్లు చేర్చి రాత్రి వేళల్లో లారీ వాహనాల్లో అక్రమ రవాణా చేస్తున్నారు. జిల్లాకు సరిహద్దు రాష్ట్రం కర్ణాటకలోకి రేషన్ బియ్యం అక్రమ రమణా కొనసాగుతోంది. గత కొంతకాలంగా పోలీస్ సివిల్ సప్లయ్, టాస్క్ ఫోర్స్ అధికారుల నిఘా కరువైందని ప్రజలు బహాటంగా విమర్శిస్తున్నారు.

# మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో నైట్ హాల్ట్ బస్సు పునరుద్ధరణ

**సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతుల చొరవతో పరకాల బస్సు డిపో మేనేజర్ అంగీకారం....సమయానుకూలంగా బస్సు సౌకర్యం కల్పించడంతో ప్రయాణికులలో వెల్లువెత్తిన ఆనందోత్సవాలు...**



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో నైట్ హాల్ట్ బస్సు పునరుద్ధరణకు మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు విశేష కృషి చేశారు. ఈ క్రమంలో శుక్రవారం పరకాల బస్సు డిపో మేనేజర్ రాంప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో నైట్ హాల్ట్ బస్సును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మాట్లాడారు. గతంలో మొగుళ్ళపల్లికి నైట్ హాల్ట్ బస్సు ఉండడం వలన విద్యార్థులు, ప్రయాణికులు, ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేదని, కానీ అప్పటి రోడ్ల దుస్థితి అధ్వానంగా ఉండడం వలన నాటి ఆర్టీసీ అధికారులు నైట్ హాల్ట్ బస్సును నిలిపివేశారు. ఈ క్రమంలో క్రమక్రమంగా రోడ్లన్నీ అభివృద్ధి చెందడం..మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో నైట్ హాల్ట్ బస్సు లేని కారణంగా అనేక గ్రామాల ప్రజలు ప్రతిరోజు విద్యా, వైద్య, ఉద్యోగులు మరియు వ్యాపార అవసరాల నిమిత్తం పరకాల, హనుమకొండ, జమ్మికుంట మరియు ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలు రాత్రి సమయాల్లో బస్సు సౌకర్యం లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మొగుళ్లపల్లి మండల కేంద్రంలో నైట్ హాల్ట్ బస్సు ఏర్పాటు చేయడం వలన ఉదయం వేళల్లో ప్రజలకు సమయానుకూలంగా బస్సు సౌకర్యం లభించి..విద్యార్థులు, ఉద్యోగులు మరియు సాధారణ ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, అంతేకాకుండా ప్రజలకు అత్యవసర సమయాల్లో రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. కాబట్టి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో నైట్ హాల్ట్ బస్సును ఏర్పాటు చేయాల్సిందిగా బస్సు డిపో మేనేజర్ ను కోరినట్లు సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు తెలిపారు. అదేవిధంగా జమ్మికుంట నుండి ట్రైన్ సౌకర్యం కూడా అందుబాటులో ఉండడం వలన ప్రజలకు నైట్ హాల్ట్ బస్సు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రాత్రి 8:30 గంటలకు పరకాల నుండి బయలుదేరిన బస్సు రాత్రి 9:30 గంటలకు మొగుళ్ళపల్లిలో హాల్టింగ్ చేస్తుందని, ఉదయం 4:30 గంటలకు మొగుళ్లపల్లి మండల కేంద్రం నుండి జమ్మికుంటకు బయలుదేరుతుందన్నారు. కాబట్టి ప్రజలంతా గమనించి ఈ నైట్ హాల్ట్ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు తీసుకున్న చొరవతో పరకాల బస్సు డిపో మేనేజర్ మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో నైట్ హాల్ట్ బస్సు ఏర్పాటుకు అంగీకారం తెలపడంతో..మండలంలోని ప్రజల్లో ఆనందోత్సవాలు వెల్లువిరిశాయి.

# బిటి3 విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు.

**ఎస్ఐ పోచంపల్లి సతీష్.**



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండల కేంద్రంలో గురువారం పోలీసు మరియు వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా కొందరి వద్ద బిటి3 విత్తనాలు ఉండొచు అనే అనుమానశీతో కొన్ని ప్రదేశాలను తనికి చేశారు తర్వాత విత్తన విక్రయ కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ విత్తన డీలర్లనుద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నకిలీ విత్తనాలు లేదా ప్రభుత్వ గుర్తింపు లేని బిటి3 విత్తనాలను విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విక్రేతలకు ఆదేశాలు:లి ప్రతి విత్తన విక్రయ కేంద్రం తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్‌ను నిర్వహించాలని, రైతులకు విక్రయించే ప్రతి ప్యాకెట్‌కు విధిగా రశీదు (బిల్లు) ఇవ్వాలని ఆదేశించారు. గడువు ముగిసిన విత్తనాలను విక్రయించకూడదని స్పష్టం చేశారు.రైతులకు సూచనలు:లి రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలి. నకిలీ విత్తనాల వల్ల పంట నష్టపోయే ప్రమాదం ఉన్నందున, అధికారిక లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు కొనాలని సూచించారు. కొనుగోలు చేసిన తర్వాత తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, విత్తన సంచులపై ఉన్న ఎక్స్‌పైరీ డేట్ సరిచూసుకోవాలని కోరారు.సమాచారం అందించండి:లి ఎవరైనా రహస్యంగా లేదా అనధికారికంగా బిటి3 విత్తనాలను విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే చిట్యాల పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ తనిఖీ కార్యక్రమాల్లో ఏఈఓలు ఎం. దీపక్ (చల్లగరిగె), సిహెచ్. సన్నీ (చిట్యాల), మరియు మొగిలి, పి. తిరుమలాపూర్ జీపీఓ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీసు అకాడమీతో గీతం కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ అవగాహనా ఒప్పందం



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కె.ఎస్.పి.పి) శుక్రవారం రాజా బహద్దూర్ వెంకట్ రామిరెడ్డి (ఆర్బీవీఆర్ఆర్) తెలంగాణ పోలీసు అకాడమీతో అవగాహనా ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. విద్యా సంస్థలు, చట్ట అమలు సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేస్తూ కుదుర్చుకున్న ఈ ఎంవోయూ పత్రాలను పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్, గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ లాంఛనంగా పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఆ ఇద్దరు ప్రముఖులు మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యాన్ని స్వాగతించారు. విధాన పరిశోధన, పరిపాలన అధ్యయనాలు, నాయకత్వ అభివృద్ధి, సామర్థ్య నిర్మాణాన్ని ప్రోత్సహించడంలో పోలీసు శిక్షణా సంస్థలు, విద్యా సంస్థల మధ్య సహకార కార్యక్రమాల ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు.ప్రజా విధానం, పరిపాలన, నాయకత్వం, చట్ట అమలు పద్ధతులు వంటి కీలక రంగాలలో జ్ఞాన మార్పిడిని సులభతరం చేయడం, సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ భాగస్వామ్యం యొక్క లక్ష్యం. ఈ సహకారంలో భాగంగా, రెండు సంస్థలు కలిసి పోలీసు అధికారులు, సిబ్బంది కోసం శిక్షణా కార్యక్రమాలు, కార్యశాలలు, చర్చాగోష్ఠులు, సమావేశాలను నిర్వహిస్తాయి. పోలీసు అకాడమీలోని శిక్షణా కార్యక్రమాలకు కె.ఎస్.పి.పి. అధ్యాపకులు తమ విద్యా నైపుణ్యాన్ని అందిస్తారు. అదే సమయంలో ఈ అవగాహన ఒప్పందం అధ్యాపకులు, నిపుణులు, వనరుల వ్యక్తుల మార్పిడికి కూడా వీలు కల్పిస్తుంది. ఈ సహకారం సైబర్ చట్టం, సైబర్ భద్రత, మానవ హక్కులు, రాజ్యాంగ చట్టం, ప్రజా విధానం, పరిపాలన, నాయకత్వం, నిర్వహణ వంటి కీలక రంగాలపై దృష్టి సారిస్తుంది. ఈ చొరవ, వృత్తిపరమైన విద్యను బలోపేతం చేయడానికి, సమకాలీన పరిపాలన, పోలీసింగ్ సవాళ్లకు అంతర్-విషయ విధానాలను ప్రోత్సహించడానికి ఉన్న ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.తొలుత, తెలంగాణ పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ (ఇన్-సర్వీస్) జి.కవిత స్వాగతోపన్యాసం చేస్తూ, వృత్తి విద్యాభ్యాసం, ప్రజా విధాన భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో సంస్థాగత భాగస్వామ్యాల ప్రాముఖ్యతను ప్రధానంగా ప్రస్తావించారు. తెలంగాణ పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ (ఓడీ) పి. శ్రీరామమూర్తి వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమానికి కె.ఎస్.పి.పి. తరఫున జనరల్ మేనేజర్ (ప్రోగ్రామ్స్) శివాంగి శర్మ, ప్రోగ్రామ్స్ మేనేజర్ (ఎంపీపీ) శివాంగి పాండే తదితరులు హాజరయ్యారు.

# వరి ధాన్యం నిల్వ ప్రక్రియ సక్రమంగా చేపట్టాలి



**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, నేటిధాత్రి:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు త్వరితగతిన తరలించాలని,ధాన్యం దెబ్బతినకుండా నిల్వ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం గోదామును దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని,కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని, సంబంధిత రైస్ మిల్లర్లు, అధికారులు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఒకరోజులో కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు.ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని తెలిపారు.అనంతరం జన్నారం మండలం మొర్రిగూడ,జన్నారం లలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం గోదామును మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి సందర్శించి గోదాము నిర్వాహకులు, అధికారులకు పలు సూచనలు చేశారు.జన్నారం మండలం పొనకల్ గ్రామంలో గల సంక్షేమహాహాఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించారు.ప్రస్తుతం వేసవి సెలవులు అయినందున వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పనులు పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అలాగే లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో గల ధాన్యం గోదామును లక్షెట్టిపేట మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసిహాహాసందర్శించారు.ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బరువు తగ్గేందుకు ఉపకరించే పానీయాలివే..!


ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌కు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతున్నది. అయితే భోజన సమయాల మధ్య విరామంలో నిర్దిష్ట పానీయాలను తీసుకోవడం ద్వారా జీవక్రియల వేగం పెరిగి, ఆకలి తగ్గించడంతో పాటు హైడ్రేషన్ లెవెల్స్ సరిగ్గా మెయింటెన్ చేసేందుకు ఉపకరిస్తుంది. ఈ డ్రింక్స్‌తో బరువు తగ్గే ప్రక్రియ కూడా సులభతరమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌ను అనుసరిస్తూనే ఈ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గడంతో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చు. జీవక్రియలు వేగం పుంజుకునేందుకు తగినంత నీరు తీసుకోవడం తప్పనిసరి. నీరు అధికంగా తీసుకోవడం ద్వారా ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉండటంతో అతిగా తినేందుకు మొగ్గుచూపరు. ఇక కెటచిన్స్, కేఫిన్ వంటి మెటబాలిజం ప్రేరేపించి, కొవ్వును కరిగించే పదార్థాలు పుష్కలంగా ఉండే గ్రీన్ టీ శరీరానికి మేలు చేస్తుంది.

మీల్స్ మధ్య గ్రీన్ టీ తీసుకోవడం ద్వారా బరువు తగ్గవచ్చు. ఇక బ్లాక్ కాఫీ షుగర్, క్రీమ్ లేకుండా తీసుకుంటే తక్కువ క్యాలరీలు, కేఫిన్ అధికంగా ఉండటం వల్ల మెటబాలిజం మెరుగై బరువు తగ్గేందుకు ఉపకరిస్తుంది. తక్షణ శక్తినిచ్చే కొబ్బరి నీళ్లు కూడా బరువు తగ్గేందుకు, మెటబాలిజం వేగం పుంజుకునేందుకు ఉపకరిస్తాయి. ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్ అనుసరించే సమయంలో తీసుకోవాల్సిన పానీయాల విషయానికి వస్తే..

**వాటర్‌జి**
**గ్రీన్ టీ**
**బ్లాక్ కాఫీ**
**వాటర్ సైడర్ వినిగర్ వాటర్**
**హెర్బల్ టీ**
**ఎలక్ట్రోలైట్ వాటర్**
**కొబ్బరి నీరు**
**లెమన్ వాటర్**





## శనగలకు శాస్త్రీయత ఏమిటి?

హలో మేడం. మొలకెత్తిన శనగలను శ్రావణ మాసంలో వాయనంగా ఇస్తారు. వర్షాకాలం, వేడుకలు నోములు ఎక్కువగా ఉండే ఈ సమయంలో వీటిని పంచడం, తినడం వెనుక ఏమైనా శాస్త్రీయత ఉందంటారా! ఈ సమయంలో ఇలా శనగలు తినడం ఆరోగ్యాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుంది.

**ఓ పాఠకురాలు**

వానకాలంలో వ్యాధులు త్వరగా వ్యాపిస్తాయి. అపరిశుభ్ర వాతావరణం వల్ల ఆహారం త్వరగా కలుషితం అవుతుంది. ముఖ్యంగా మాంసాహారంతో ఈ సమస్య ఎక్కువ. బహుశా అందుకే ఈ పూజల కాలంలో దీన్ని దూరం పెట్టమని పెద్దలు చెప్పి ఉంటారు. చాతుర్మాస్య దీక్షల్లో భాగంగా ఒక నెల ఆకుకూరలు, ఒక నెల పాల పదార్థాలు%ొ% ఇలా కొన్నిటిని నిషేధించడంలోనూ ఇదే మూలంగా చెప్పొచ్చు. ఎందుకంటే వానకాలం ఆకుకూరలు కూడా బాగా కలుషితం అవుతాయి. నేలకు తక్కువ ఎత్తులో ఉండే వీటి ఆకులు ఎక్కడెక్కడి నుంచో కొట్టుకొచ్చే వాన నీళ్లలో మునుగుతుంటాయి. ఇది ప్రమాదం కలిగించే విషయం. ఇక, సాధారణంగా వానకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. మాంసం తినం కాబట్టి, ఆ స్థానంలో శరీరానికి శాకాహార ప్రొటీన్ అందించాలి. దానికి శనగలు చక్కని పరిష్కారం.

ఇందులో మాంసకృత్తులతో పాటు, పీచు ఎక్కువగా ఉంటుంది. ఐరన్, కాల్షియం, జింక్, మెగ్నీషియంలాంటి సూక్ష్మపోషకాలూ అందుతాయి. నానబెట్టడం వల్ల ఇందులోని ఫైటిక్ యాసిడ్ స్థాయులు తగ్గిపోతాయి. మాంసకృత్తుల్ని శరీరం శోషించుకోవడాన్ని ఈ యాసిడ్ తగ్గిస్తుంది. నానబెట్టి, ఉడికించి తింటే గ్యాస్ కూడా రాదు. ముఖ్యంగా శనగలు మొలకెత్తడం వల్ల అందులోని పోషక విలువలు అధికమవుతాయి. ఇక, శ్రావణ మాసంలో పూజలు, వేడుకలు అధికంగా ఉంటాయి. ఉపవాసాలు, వేళకు తినలేకపోవడాలు కూడా ఎక్కువే కాబట్టి.. శాకాహారులకు మరింత బలాన్ని చేకూర్చేందుకు శనగలను ఆహారంలో భాగం చేశారని చెప్పొచ్చు. ఇక ఈ శనగల్ని ఎలా తిన్నా మేలే. కాస్త ఉడికించి కీర, క్యారెట్ ముక్కలు జతచేసి సలాడ్‌లాగా తినొచ్చు. లేదంటే పసుపు, జీలకర్ర, ఆవాలు, ఇంగువ, అల్లం ముద్దతో తాలింపు వేసి%ొ% గుగ్గిళ్లు చేసుకోవచ్చు. ఈ సమయంలో అల్లం, జీలకర్ర, ఇంగువలాంటివి జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే హంగ్‌కర్డ్‌లో%ొ% ఉడకబెట్టిన శనగలు, క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము, జీలకర్ర పొడి, ఇంగువ, ఉప్పు, మిరియాల పొడి కలుపుకొని తిన్నా రుచిగా ఉంటుంది. ఇలా రోజుకు ఒక చిన్నకప్పు తినొచ్చు. శనగలు పొట్ట నిండిన భావనను కలిగించి, బరువు తగ్గేందుకూ సాయపడతాయి.

# ఆరోగ్యాన్ని తెంచుకు తిందాం..
# సీతాఫలంతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో!



శావణం వెళ్లింది. భాద్రపదం వచ్చింది. వినాయకుడి పాలవెల్లికి పచ్చిగా వేలాడే సీతాఫలాలు%ొ% మళ్లీ వారానికల్లా తియ్యగా మారి నోరూరిస్తాయి. మధుర ఫలం అన్నపేరు మామిడి తర్వాత సీతాఫలానికే ఇవ్వాలన్నది ఈ పండు అభిమానుల డిమాండ్. ఇంకోమాట చెప్పాలంటే రెంటికి రెండూ మధుర ఫలాలే%ొ% అంటారు కూడా. లోపల నలుపు తెలుపులో కనిపించే ఈ పండు ప్రయోజనాలు మాత్రం హెూలీ రంగులంత వైవిధ్యం.

ఆరోగ్యం చెట్లకు కాస్తుందా%ొ% మనం సంపాదించుకోవాలిగానీ అన్నమాట మనకు నిజమే అనిపిస్తుంది. కానీ, సీతాఫలం విషయంలో మాత్రం దీన్ని కాస్త సడలించవచ్చు. నిజంగా చెట్టుకు తెంచుకు తిని ఆరోగ్యాన్ని సంపాదించుకునేలా బోలెడు పోషకాలు



ఉన్నాయిందులో. యవ్వనంగా కనిపించేందుకు, రోగనిరోధక శక్తి పెంచుకునేందుకు, క్యాన్సర్లను నివారించేందుకు, ఒత్తిడిని చిత్తు చేసేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది.

ఈ పండులో పుష్కలంగా ఉండే విటమిన్-సి, యాంటి ఆక్సిడెంట్లు చర్మాన్ని నునుపుగా యవ్వనంగా ఉంచేందుకు, చర్మ కండరాలను బిగుతుగా ఉండేలా చూసేందుకు సాయపడతాయి.

ఇందులో ఉండే విటమిన్ బి6 మూడ్ బూస్టర్‌గా ఉపయోగపడుతుంది. దిగులు, కుంగుబాటు, ఒత్తిడిలాంటి వాటిని దూరం చేస్తుంది.

ఈ ఫలంలోని పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి. ఒక కప్పు గుజ్జులో.. రోజువారీ తీసుకోవలసిన దాంట్లో 10 శాతం పొటాషియం, 6 శాతం మెగ్నీషియం ఉంటాయి. ఇవి గుండె కవాటాలను వెడల్పు చేసేందుకు తోడ్పడతాయి. దీనివల్ల అధిక రక్తపోటును నియంత్రించవచ్చు. తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

ఇందులో పీచు పదార్థాలు ఎక్కువ. చక్కని జీర్ణ వ్యవస్థకు ఇవి తోడ్పడుతాయి. సీతాఫలంలోని కరిగే పీచులు మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు, తద్వారా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడుతాయి.

ఈ పండులో ఉండే క్యాటచీన్, ఎపిక్యాటచీన్, ఎపిగాలో క్యాటచీన్ లాంటి ఫ్లేవనాయిడ్లు క్యాన్సర్ నివారణకు ఉపకరిస్తాయి. మూత్రాశయం, రొమ్ము, పొట్ట, పెద్దపేగు క్యాన్సర్లను నివారించడంలో బాగా సహకరిస్తాయి. ఇందులో ఉండే కారెనాయిక్ యాసిడ్ దీర్ఘకాలికంగా ఉండే వాపుల్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, గుండెజబ్బుల నియంత్రణలో ఉపయోగపడుతుంది.

నిండైన రంగుల్లో





సాధారణంగా మనం సీతాఫలాన్ని ఆకుపచ్చ రంగు చెక్కు, తెలుపు గుజ్జు, నలుపు గింజలతోనే చూస్తాం. కానీ ఎరుపు రంగులో ఉండే రెడ్ కస్టర్డ్ యాపిల్, ఊదా రంగులో ఉండే పర్పుల్ కస్టర్డ్ యాపిల్, నారింజ గులాబీల కలబోతగా కనిపించే పింక్ బ్లష్ రకాలు ఇందులో చూసేందుకు విభిన్నంగా కనిపిస్తాయి.

ఉష్ణమండల, సమ సీతోష్ణమండల ప్రాంతాల్లో పండే వీటి శాస్త్రీయ నామం అనోనా స్వామోసా. ఈ పండ్లను నేరుగా తినడంతో పాటు జ్యూస్‌లు, స్మూతీలు, ఐస్‌క్రీంలు, మిల్క్ షేక్‌లు, స్వీట్ల తయారీలో వాడతారు. వీటి గింజల నూనెను తలకు ఉపయోగిస్తారు. చర్మ సౌందర్య ఉత్పత్తులు, గాయాలకు రాసే పూతల తయారీలోనూ వాడతారు.

రావణుడు ఎత్తుకుపోయేటప్పుడు సీతమ్మ ధారాపాతంగా ఏడవడం వల్ల నేల మీద పడ్డ కన్నీటి బొట్ల నుంచి ఈ చెట్టు పుట్టడం వల్ల సీతాఫలం అని పిలుస్తారని ఓ జానపద కథ. వనవాస సమయంలో సీతమ్మ ఈ పండ్లను ఇష్టంగా తినడం వల్ల ఆమె పేరు వచ్చిందని మరో గాథ. చలవ చేసే స్వభావం ఉన్నది, చల్లగా ఉండే కాలంలో వచ్చేదీ కనుక శీ(సీ)తాఫలం అంటారనీ చెబుతారు.

# రోజూ ఉదయాన్నే ఓట్ మీల్ తింటే ఏం జరుగుతుంది?

## ఆహార నిపుణులు చెప్పిన నిజాలివీ..!





ఆహారం శరీరానికి శక్తి వనరు. ప్రతి ప్రాణికి ఆహారం తప్పనిసరిగా ఉండాల్సిందే. అయితే ఆరోగ్యకరమైన ఆహారంలో చాలా ఎంపికలు ఉన్నాయి. వాటిలో ఓట్ మీల్ కూడా ఒకటి. ఈ మధ్య కాలంలో డైటింగ్ చేసేవారు ఎక్కువగా ఓట్ మీల్ ను తీసుకుంటున్నారు. అయితే ఓట్ మీల్ ను ప్రతి రోజూ ఉదాయాన్నే తీసుకుంటే చాలా ప్రయోజనాలు ఉంటాయని ఆహార నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుంటే..

**పోషకాలు..**

ఓట్ మీల్ లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఫైబర్, ప్రోటీన్, ఐరన్, జింక్, మెగ్నీషియం వంటి అనేక విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి పోషణను ఇస్తాయి.

**జీర్ణశక్తి..**

ఓట్ మీల్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను సాఫీగా ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ ఓట్ మీల్ తీసుకునే వారి జీర్ణశక్తి బలంగా ఉంటుంది.

**బరువు..**

బరువు తగ్గాలని అనుకునేవారు ఓట్ మీల్ తీసుకుంటే చాలా మంచిది. ఇందులో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు కడుపును నిండుగా ఉంచుతుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. ఓట్ మీల్ లో భాగంగా తీసుకునే పండ్ల వల్ల శరీరానికి అదనపు ఫైబర్, విటమిన్లు కూడా అందుతాయి. ఇవన్నీ బరువు తగ్గడంలో సహాయంగా ఉంటాయి.

**గుండె ఆరోగ్యం..**

ఓట్ మీల్ లో కరికే ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**ఎనర్జీ..**

ఓట్ మీల్ లో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడతాయి. ఉదయాన్నే ఓట్ మీల్ తీసుకుంటే రోజంతా ఎనర్జిటిక్ గా ఉండవచ్చు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

## రాగులు తింటే ఎన్నో లాభాలు?



రాగులు చిరు ధాన్యాలలో ఒకటి. వీటిని ఫింగర్ మిల్లెట్ అని పిలుస్తారు. రాగులలో కాల్షియం, ఐరన్ తో పాటూ బోలెడు పోషకాలు ఉంటాయి. కొన్ని ప్రాంతాలలో రాగులను రాగి సంగటి, రాగి అంబలి తయారు చేసుకుని తీసుకుంటారు. మరికొందరు రాగి రొట్టెలు, రాగి లడ్డులూ, రాగి పిండితో వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేసుకుని తింటారు. అయిచే రాగులను ఆహారంలో తీసుకుంటే కలిగే ప్రయోజనాలేంటి? తెలుసుకుంటే..

రాగులలో ఐరన్, కాల్షియం, ప్రోటీన్, భాస్వరం, అధిక ఫైబర్ ఉంటాయి. ఇది శరీరానికి ఆరోగ్యాన్ని చేకూర్చుడంతో పాటూ మలబద్ధకాన్ని నివారిస్తుంది.

రాగులు సహజమైన గ్లూటెన్ ఫ్రీ ఆహారం. గ్లూటెన్ సైడ్ ఎఫెక్ట్స్ లేదా అలెర్జీ ఉన్నవారు, ఉదరకుహుర వ్యాధి ఉన్నవారు రాగులను తీసుకోవచ్చు. ఇది పోషకాల శోషణను పెంచుతుంది. పాలు తీసుకోలేని వారు రాగులు తీసుకోవండ వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. కాల్షియం, పాస్పరస్, మెగ్నీషియం ను ఇది అందిస్తుంది.

రాగులలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఈ కారణంగా ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది చక్కెరను నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న ఫీల్ ఇస్తుంది. అతిగా తినడాన్ని నియంత్రిస్తుంది.

మధుమేహం ఉన్నవారికి రాగులు చాలా అద్భుతమైన ధాన్యం. ఇందులో ఉండే ఫైబర్ కంటెంట్ కార్బోహైడ్రేట్స్ ను నెమ్మదిగా గ్రహించేలా చేస్తుంది. ఇది రక్తంలో షుగర్ లెవల్స్ బ్యాలెన్స్ గా ఉండటంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే అమైనో యాసిడ్స్ ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ నియంత్రణకు సహాయపడుతుంది.

రాగులలో పాలీఫెనాల్స్, టానిన్లు, ఫైటేట్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, మెదడు దెబ్బతినడానికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్ ను తొలగించడంలో సహాయపడతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గించడం ద్వారా క్యాన్సర్, గుండె జబ్బులు, న్యూరోడెజెనరేటివ్ డిజార్డర్స్ వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)



## పిల్లల్లో మైగ్రేన్ నివారణ ఇలా

మైగ్రేన్ (పార్శ్వపునొప్పి) చిన్నపిల్లలకు ఓ సవాలు లాంటిది. పార్శ్వపునొప్పి కారణంగా బడి వేళల్లో పిల్లలు చాలా ఇబ్బందిపడతారు. తరగతిలో ఏకాగ్రత కుదరదు. మూడ్ పాడైపోతుంది. దీన్ని తట్టుకోవడం పిల్లలకు తలకుమించిన పనైపోతుంది. కొన్ని చిట్కాలను అనుసరిస్తే పిల్లలు మైగ్రేన్ బాధ, అసౌకర్యం నుంచి తప్పించుకోవచ్చు.

కారణాలు గుర్తించాలి

మైగ్రేన్ కొన్ని ప్రత్యేకమైన కారణాల వల్ల వస్తుంది. తీవ్రమైన కాంతి, పెద్ద శబ్దాలు, శరీరంలో డీహైడ్రేషన్ వంటివాటితోపాటు చాక్లెట్లు, ప్రాసెస్ చేసిన పదార్థాలతో తయారుచేసిన స్నాక్స్ లాంటివీ కారణం కావొచ్చు. వీటిని గుర్తించి తగినచర్యలు తీసుకోవాలి. తీవ్రమైన కాంతినిచ్చే బల్బులకు దూరంగా కూర్చోవడం, తక్కువ శబ్దం వచ్చేలా పరిసరాలను మార్చుకోవడంతో బడి వేళల్లో మైగ్రేన్ ముప్పును తగ్గించుకోవచ్చు.

**తగినంత హైడ్రేషన్**

పిల్లలు తరగతులు, ఆటల్లో పడిపోయి సరిగ్గా నీళ్లు తాగడం మర్చిపోతారు. కాబట్టి బడికి వెళ్లేటప్పుడు నీళ్లసీసా వెంట తీసుకెళ్లమని గుర్తుచేయాలి. రోజులో తరచుగా నీళ్లు తాగుతూ ఉండమని సూచించాలి. బడిలో కూడా నీళ్లు తాగడానికి విరామం ఇవ్వాలి. శరీరంలో తగినంత హైడ్రేషన్ ఉంటే తలనొప్పికి ఆస్కారం ఉండదు.

**విరామం తీసుకోవాలి**

తలనొప్పిగా అనిపించినప్పుడు పిల్లలు కాసేపు విరామం తీసుకోవాలి. నిశ్శబ్దంగా ఉండే ప్రదేశంలో కూర్చోవాలి. నొప్పి పోయేవరకు కండ్లకు విశ్రాంతినివ్వాలి.


**ఉపశమన పద్ధతులు**

మైగ్రేన్స్‌కు ఒత్తిడి కూడా ఓ కారణమే. బళ్లలో కూడా పిల్లలకు ఒత్తిడి వాతావరణం ఉంటుంది. కాబట్టి, గట్టిగా గాలి పీల్చుకోవడం, విజువలైజ్ చేసుకోవడం లాంటి వ్యాయామాలను పిల్లలు చేస్తూ ఉండాలి. దీంతో ఒత్తిడి కాస్త తగ్గిపోతుంది. తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**ఆరోగ్యకరమైన స్నాక్స్**

తిండి సరిగ్గా తినకపోవడం, చక్కెరలు ఉన్న ఆహారం, ప్రాసెస్డ్ చిరుతిండ్లు కూడా మైగ్రేన్‌కు దారితీస్తాయి. అందుకని పిల్లలకు ఆరోగ్యకరమైన పోషకాలతో కూడిన ఆహారాన్నే పెట్టాలి. మెగ్నీషియం పుష్కలంగా ఉండే గింజలు, ఆకుకూరలు లాంటివి మైగ్రేన్‌ను నివారిస్తాయి. మంచి ఆహారాన్ని నియమిత వేళల్లో తీసుకుంటే తలనొప్పి ముప్పు తగ్గిపోతుంది.

## రోజూ ఒక అరటిపండును నెల రోజులు వరుసగా తినండి..



అరటి పండ్లు పోషకాహారంలో భాగంగా తీసుకుంటారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తినగలిగే పండు అరటి పండే. అరటిపండ్లలో విటమిన్-బి3, బి6, బి12 వంటి పోషకాలు

ఉంటాయి. ఇవి మాత్రమే కాకుండా మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. రోజూ ఒక అరటిపండును నెల రోజులు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఊహించని ఫలితాలు ఉంటాయని, కొన్ని వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు ఆహార నిపుణులు. అవేంటో తెలుసుకుంటే..

అరటి పండును నెలరోజులు తింటే..

అరటిపండును ఒక నెలపాటు నిరంతరం తినడం వల్ల పొట్టకు చాలా ప్రయోజనం చేకూరుతుంది. ఇది జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకానికి సంబంధించిన సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

అరటిపండు బీపీని అదుపులో ఉంచుతుంది. రోజూ ఒక అరటిపండు తింటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇది మూత్రపిండాల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది.

అరటిపండు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇందులో మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి సహాయపడతాయి.

పోషకాలు..

ఒక మీడియం సైజ్ అరటిపండును రోజూ తింటే దాన్నుండి లభించే పోషకాలు కింది విధంగా ఉంటాయి.

కేలరీలు.. 105
కార్బోహైడ్రేట్స్.. 27గ్రాములు
ఫైబర్.. 3 గ్రాములు
చక్కెరలు.. 14 గ్రాములు
ప్రోటీన్.. 1గ్రాము
సోడియం.. 1.18 మి.గ్రా
పొటాషియం.. 4.22మి.గ్రా
అరటిపండులో కొవ్వులు ఏమీ ఉండవు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)



# మంత్రి శీనన్న మాట.. అదే కాంగ్రెస్ భరోసా బాట



## హామీలన్నీ అమలు చేస్తాం.. అప్పుడే ఓట్లు అడుగుతాం!



## పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతం!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888




## పాలేరు ప్రజల రుణం తీర్చుకుంటా



హైదరాబాద్, నేటిధాత్రి:

ఇచ్చిన మాట, చేసిన వాగ్దానం ఎప్పుడూ మర్చిపోని నాయకుడు రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. ఇది ఎవరో అంటున్న మాట కాదు. సాక్ష్యాత్తు ఆయనను ఎన్నుకున్న పాలేరు నియోజకవర్గ ప్రజలు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించుకొని తాము పుణ్యం చేసుకున్నామని చెప్పుకుంటున్నారు. అంతగా ఆయన ప్రజలను ప్రేమిస్తున్నారు. వారి సమస్యలు తీరుస్తున్నారు. పేదలకు అండగా వుంటున్నారు. సమస్యలతో వచ్చిన వారికి పరిష్కారం చూపిస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండాచూసుకుంటున్నారు. తన నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి కష్టాలు రాకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారు. గత పదేళ్ల కాలంలో సమస్యల వలయంలో చిక్కుకున్న పాలేరు నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. సుందర వనం చేస్తున్నారు. నందన వనంలా తీర్చిదిద్దుతున్నారు. పాలేరు రూపురేఖలు మార్చుతున్నారు. ఆదర్శ నియోజకవర్గంగా మార్చేస్తున్నారు. అంతలా అందమైన, ఆరోగ్యవంతమైన నియోజక వర్గంగా పాలేరును బాగు చేస్తున్నారు. ఎటు చూసినా పాలేరు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు శర వేగంగా జరుగుతున్నాయి. అందుకే ఆయన గెలిచిన మొదటి రోజు నుంచి ఇప్పటి వరకు ఒకటే మాట చెబుతున్నారు. మళ్లీ ఎన్నికల నాటికి పాలేరు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చిన తర్వాతే ఓట్ల కోసం వస్తాను. అలా చెప్పిన మాటకు కట్టుబడి ఆయన చేస్తున్న అభివృద్ధిని చూసి అందరూ అబ్బురపడాల్సిందే. మిగతా నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఆదర్శంగా తీసుకోవాల్సిందే. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా, పార్టీ గెలుపుకు కీలక భూమిక పోషించిన నాయకుడిగా, రాష్ట్ర మంత్రిగా ప్రభుత్వంలో నెంబర్ 2గా వెలుగొందుతున్న పాలకుడిగా ఆయన పాలేరు నియోజకవర్గ ప్రజలుకు ప్రత్యేకంగా ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారు. ఆ పరంపరలో అందరికంటే ముందున్నారు. తన నియోజకవర్గంలో వున్న పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నారు. మొదటి దశ పూర్తయింది. అంతే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలోనే ఇండ్ల పంపణీ జరుగుతోంది. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం మొదటి దశలో ఇప్పటి వరకు సుమారు 5లక్షల ఇందిరమ్మ ఇండ్లు పూర్తయినట్లే లెక్క. గత ఏడాది జూన్ 2 మొదలు పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణాలు దాదాపు పూర్తయిపోతున్నాయి. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో దాదాపు గత ఏడాది ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు చాలా వరకు పూర్తయ్యాయి. అక్కడక్కడ మాత్రమే కొన్ని చివరి దశలో వున్నాయి. అవి కూడా నెలలో పూర్తికానున్నాయి. గత ఆరు నెలల కాలంగా పూర్తయిన ఇండ్లలలో లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేసుకుంటూనే వున్నారు. ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు గత ఆరు నెలలుగా ఒక జాతరలాగా జరుగుతున్నాయి. అందులోనూ పాలేరులో కూడా దాదాపు అన్ని ఇండ్లు పూర్తయ్యాయి. ఎక్కడికక్కడ తొలి రోజుల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్ చార్జులు తమ స్వహస్తాలతో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు దగ్గరుండి చేయించారు. ప్రతి ఊరిలో ఇందిరమ్మఇండ్ల పండుగను జాతరలా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గరుండి ఆ ఖర్చులు కూడా పెట్టుకుంటూ లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం చూస్తున్నారు. అలా మొదటి



విడత నిర్మాణాలు పూర్తి చేసుకున్న ప్రతి గ్రామంలోనూ వచ్చే నెల తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా రెండో విడత లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి, ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. ఈ దఫా కూడా మరో ఐదు లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేయనున్నారు. ఈ ఐదేళ్ల కాలంలో మొదటి విడత పూర్తయింది. ఇంకా మూడు విడతలు మిగిలివున్నాయి. ప్రతి విడతలో 5లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నారు. మొత్తం ప్రజా ప్రభుత్వం ఎన్నికల నాటికి తెలంగాణ వ్యాప్తంగా 20లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి పేదల కలలు నెరవేర్చాలన్న సంకల్పంతో ముందుకు సాగుతోంది. అంతటి మహోత్కార్యక్రమం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా సాగడం ఆయన పూర్వ జన్మసుకృతం అంటున్నారు. అలా పేదలకు సేవ చేసే అవకాశం అతికొద్ది మందికి మాత్రమే వస్తుంది. కొన్ని ప్రభుత్వాలలోనే ఇలాంటి కార్యక్రమాలు సాధ్యమౌతాయి. గత బిఆర్ఎస్ పాలకులు 2014 ఎన్నికల సమయంలో డబుల్ బెడ్ రూంల గురించి మాయ మాటలు చెప్పింది. అంతకు ముందు పదేళ్ల కాలంపాటు 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ మొత్తం సుమారు 25లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసింది. ప్రతి ఒక్కరి సొంతింటికల నెరవేర్చింది. అయితే ఆ ఇందిరమ్మ ఇండ్లను ఎగతాలి చేస్తూ, గత పాలకులు డబుల్ బెడ్‌రూంలు ఇస్తామని మాయ మాటలు చెప్పారు. 2014 ఎన్నికల్లో అదికారంలోకి వచ్చారు. తెలంగాణలో పేదలందరికీ డబుల్ బెడ్‌రూంలు ఇస్తామని చెప్పి, ఒక్కటి కూడా కట్టలేకపోయింది. పదేళ్ల పాటు పాలించిన బిఆర్ఎస్ పాలకులు తెలంగాణలోని ఏ ఒక్క పల్లెలో ఒక్క ఇల్లు కూడా నిర్మాణం చేయలేదు. డబుల్ బెడ్‌రూంల పేరు చెప్పి, రెండుసార్లు అధికారంలోకి వచ్చారు. ప్రజలను వంచించారు. దాంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకున్నారు. పేదల కలలు నెరవేర్చేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ప్రజలకు తెలుసు. ఎందుకంటే 2004 నుంచి 2014 వరకు పదేళ్లులో తెలంగాణలో ఎక్కడ చూసినా ఇందిరమ్మ కాలనీలు కనిపిస్తాయి. ఏ ఊరిలోనైనా ఇందిరమ్మ ఇండ్లే వుంటాయి. కాని ఏ ఒక్క ఊరిలో నూ బిఆర్ఎస్ డబుల్ బెడ్ ఇల్లు అనేది మచ్చుకు కూడా కనిపించదు. ఆనాడైనా, ఈనా డైనా తెలంగాణలో పేదవారి సొంతింటి కల నెరవేర్చేది కేవలం ఇందిరమ్మ రాజ్యమే..కాంగ్రెస్ ప్రభుత్వమే అని మరోసారి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నిరూపిస్తున్నారు. గతంలో 25లక్షల మందికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసినా, ప్రభుత్వమే స్థలాన్ని కేటాయించింది. ప్రభుత్వమే ఇండ్లు నిర్మాణంచేసి ఇచ్చింది. ఇప్పుడు కూడా ప్రభుత్వమే స్థలమిచ్చి ఇండ్లు నిర్మాణం చేస్తోంది. ప్రతి ఊరిలో ఇప్పుడు రెండు ఇందిరమ్మ కాలనీలు కనిపిస్తున్నాయి. అది కాంగ్రెస్ ప్రజా పాలనలో డబుల్ దమాకా అని ప్రజలు చెప్పుకుంటున్నారు. రాష్ట్ర మంత్రిగా తెలంగాణలోని అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలలో నిర్మాణం చేస్తున్న ప్రతి ఇంటి రికార్డులను కూడా పరిశీలిస్తూ, పేదలను లబ్ధిదారులను ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నారు. వచ్చే మూడేళ్లలో తెలంగాణలోని ప్రతి పల్లెలో తమకు ఇల్లు రాలేదనే పేద వారు లేకుండా చూడాలన్న లక్ష్యంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పని చేస్తున్నారు. అంతే కాకుండా తనను ఎన్నుకున్న పాలేరు ప్రజల రుణం తీర్చుకుంటున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వస్తున్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నారు. పాలేరు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారు. మరో ఐదు తరాలు మంత్రి శ్రీనివాస్‌రెడ్డి పేరు చెప్పుకునేలా పాలేరును తీర్చిదిద్దుతున్నారు. పాలేరును రోల్ మోడల్‌గా మార్చి నిలబెడుతున్నారు. పాలేరు ప్రగతిలో కొత్త చరిత్రను సృష్టిస్తున్నారు. అన్ని రంగాలలో పాలేరును పరుగులు పెట్టిస్తున్నారు. ఒక్కసారి మాట ఇస్తే మంత్రి శ్రీనివాస్‌రెడ్డి వెనుకడుగు వేయరన్న మాటను నిజం చేస్తున్నారు.





మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

"నేటిధాత్రి" 22వ వసంతప్పు తోరణం
చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999